నేటి కందం-నేటికి అందం

సరకారు పాఠశాలను
వరయుతుడై దత్తతగొని పచ్చదనంబున్
పరిశుభ్రత నందించుచు
చిరకీర్తిని బొందినాడు శ్రీ రఘునందన్ !! ?

(తెలంగాణా యువకుడు రఘునందన్ తన ఊరి పాఠశాలను దత్తత తీసుకుని , పరిశుభ్రతతో, పచ్చదనంతో ఉండేలా దానిని అభివృద్ధి చేసి, దానికి ఎన్నో అవార్డులు వచ్చేలా సేవ చేశాడు. తెలంగాణా వాసులంతా అతనిని చూచి గర్విస్తున్నారు.)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433

E-mail:netinijam93@gmail.com

చురక

ఐరోపా దేశాల్లో
ఆందోళన గరం గరం
పోటెత్తిన సమస్యల్లో
ప్రజలంతా భాస్వరం.
సమస్యలు ప్రభుత్వాలు
చేయకుంటే పరిష్కృతం
ఎక్కడైనా ఇదే పోరు
ఎప్పుడైనా ఆవిష్కృతం .

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ మంగళవారం 27-10-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:74 పేజీలు:6 వెల: రూ.1/-

హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

హైదరాబాద్, అక్టోబర్ 26: హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు ఈరోజు (సోమవారం) ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు. నిందితురాలి ఇంట్లో 41 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి మొత్తం 179.1 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. 66 మందికి వైద్య పరీక్షలు జరపగా.. ఈ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్‌గా నిర్ధారించారు.

గంజాయి వినియోగదారుల్లో ముగ్గురు బాలలు. 65 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. గాంధీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు 45 మంది, అమనగల్ కేంద్రానికి 15 మంది, కొత్తూరు కేంద్రానికి ఐదుగురిని తరలించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల పాత్రపై ఈగల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలిపై గతంలో మరో ఏడు కేసులు ఉన్నట్లు గుర్తించారు.

అలాగే, గచ్చిబౌలిలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఖాజాగూడా సర్వీస్ రోడ్డులో డ్రగ్స్ విక్రయిస్తుండగా ఫొటోగ్రాఫర్ ఆకుల సాయిరామ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు సాయిరామ్ నుంచి 4.45 గ్రాముల ఓఆఓం డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. గ్రాము రూ.10 వేల చొప్పున అతడు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి కారు, డిజిటల్ వేయింగ్ మిషన్, 2 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు మహేశ్‌రెడ్డి, తాండ్ర హరిశ్చంద్ర కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందినవారిగా గుర్తించారు.

'అర్ణబ్' తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీకి భారీ వర్ష సూచన

విజయవాడ, అక్టోబర్ 26: బంగాళాఖాతంలో అర్ణబ్ తుఫాన్ బలపడుతోంది. ఇవాళ (సోమవారం) అర్ధరాత్రికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా, రేపు (మంగళవారం) అతి తీవ్ర తుఫాన్‌గా మారనుంది. ఎల్లుండి (అక్టోబర్ 28న) ఉదయం బాపట్ల - విశాఖ మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశ ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తీరం దాటే సమయంలో 115-125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయన్నారు. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు చెప్పారు.

రేపు కోస్తా తీరం వెంబడి 90-100 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. ఈ క్రమంలో చెట్లు, భారీ హోర్డింగ్స్, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని ప్రఖర్ జైన్ తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అత్యవసర సహాయక చర్యల కోసం ప్రభావిత జిల్లాల్లో 7 ఔఖీఈ, 8 ూఆఖీఈ బృందాలు చేరుకున్నట్లు వెల్లడించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు 112 । 1070 । 18004250101ను సంప్రదించాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని.. బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాల్లో జాగ్రత్తగా కట్టి ఉంచుకోవాలని సూచించారు. ఎగసిపడే అలల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగే ప్రయత్నాలు చేయవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా మారనున్న అర్ణబ్ తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుఫాన్ సన్నద్ధతపై జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ (ఎన్‌సీఎంసీ)తో కేంద్ర కేబినెట్ కార్యదర్శి టి.వి. సోమనాథన్ సమీక్ష నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా మారనున్న 'అర్ణబ్'.. ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం విశాఖపట్నానికి 650 కిలోమీటర్లు, కాకినాడకు 730 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 830 కిలోమీటర్లు, బాపట్లకు 910 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. అక్టోబర్ 28వ తేదీ ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. దీని ప్రభావంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తుఫాన్ నన్నద్ధతలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ కార్యదర్శి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తూర్పు ఉత్తరప్రదేశ్, బిహార్ ప్రాంతాల్లోనూ తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తీర ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, కోస్ట్‌గార్డ్ బలగాలు నౌకలు, విమానాలతో సిద్ధంగా ఉన్నాయి. తుఫాన్ నేపథ్యంలో అక్టోబర్ 26 నుంచి 29వ తేదీ వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరించింది. ఇప్పటికే తీర ప్రాంతాలకు బోట్లు చేరుకుంటున్నాయి. విద్యుత్, సమాచార వ్యవస్థలకు అంతరాయం ఏర్పడితే యుద్ధ ప్రాతిపదికన వాటిని పునరుద్ధరించాలని అధికారులను కేంద్రం ఆదేశించింది.

కామారెడ్డి కలెక్టర్ పేరుతో ఫేక్ ఐడీలు.. సైబర్ క్రైమ్ కేసు నమోదు

కామారెడ్డి, అక్టోబర్ 26: ఐఏఎస్ అధికారుల పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఈ మధ్య కాలంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. తాజాగా కామారెడ్డి కలెక్టర్ పేరిట గుర్తుతెలియని వ్యక్తులు ఫేక్ ఐడీలు సృష్టించడంపై సైబర్ క్రైమ్ కేసు నమోదైంది.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేరుతో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఐడీలు క్రియేట్ చేసిన కేటుగాళ్లు.. వాటిని వైరల్ చేస్తున్నట్లు కలెక్టరేట్ అధికారులు గుర్తించారు. వెంటనే పోలీసులను ఆశ్రయించారు.

ఈ ఫేక్ ఐడీల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, కలెక్టరేట్ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారంటూ దేవునిపల్లి పోలీస్‌స్టేషన్‌లో కలెక్టర్ కార్యాలయ ఏవో అహ్మద్ హుస్సేన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సైబర్ నేరం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాల్‌రెడ్డి వెల్లడించారు. నిందితుల ఐపీ అడ్రస్, ఫోన్ నంబర్ల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఉన్నతాధికారుల పేర్లతో వచ్చే మోసపూరిత సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

బాలోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



ఖమ్మం, అక్టోబర్ 26: ఖమ్మం నగరంలో నవంబర్ 11, 12వ తేదీలలో ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్, వారిది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి బాలోత్సవ పోటీలకు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారధి ఫౌండేషన్ చైర్మన్ చింత నిప్పు కృష్ణ చైతన్య తో కలిసి బాలోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో రాష్ట్ర స్థాయి బాలోత్సవ పోటీలను నిర్వహించి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. ఉమ్మడి జిల్లా, రాష్ట్రంలోని నలుమూలల నుంచి పిల్లలు ఈ బాలోత్సవంలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ యూనివర్సిటీ నుంచి నోబెల్ గ్రహీతలు రావాలి.. ఉపరాష్ట్రపతి ఆకాంక్ష



విజయవాడ, అక్టోబర్ 26: విజయవాడలో ఇవాళ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 40వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యారంగం, ఎన్టీఆర్ సేవలు, దేశ ఆరోగ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులపై కీలక వ్యాఖ్యలు చేశారు. విద్య, వైద్య, ఆరోగ్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలు, తెలుగు భాషాభివృద్ధికి స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన సేవల్ని కొనియాడారు.

దేశంలోనే తొలి వైద్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ఎంతో కీలకమైనదని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. 'తెలుగు గంగ' ప్రాజెక్టు ద్వారా చెన్నై నగరానికి తాగునీరు అందించిన ఎన్టీఆర్ దాతృత్వం, మానవతా దృక్పథం ఎంతో ప్రశంసనీయమని గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపరాష్ట్రపతి గణాంకాలతో సహా వివరించారు.

ఎన్టీఆర్ యూనివర్సిటీ నుంచి భవిష్యత్తులో నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని, ఇక్కడి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనల్లో గుర్తింపు సాధించాలని ఉపరాష్ట్రపతి ఆకాంక్షించారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు నరికొత్త పరిష్కారాలు కనుగొనేలా అధునాతన పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ హెల్త్ సాంకేతికతలకు ప్రాధాన్యం పెరుగుతోందని చెప్తూనే.. సాంకేతికత ఎంత పెరిగినా వైద్యులు 'మానవీయ స్పర్శ'ను మరవకూడదని హితవు పలికారు. వైద్య వృత్తిలో కరుణ, మానవత్వం, రోగుల పట్ల ఆప్యాయత చూపడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు వైద్యులు, యువత ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమాజంలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఖర్గే వ్యాఖ్యల దుమారం.. దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల నిరసనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: ప్రధాని మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ఖర్గే తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలంటూ కమలనాథులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. నిన్న (ఆదివారం) బిహార్‌లోని పట్నాలో ఓ కార్యక్రమానికి హాజరైన మల్లికార్జున ఖర్గే.. 'మోదీ కాదు.. ఆయన బాబైనా పోవాల్సిందే' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కాషాయ పార్టీ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడిపై భగ్గుమన్నారు.

ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ ప్రధాన కార్యాలయాల్లో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే ఆయన పోస్టర్లకు నిప్పంటించి, వ్యతిరేక నినాదాలు చేశారు. బిహార్‌లో కమలనాథులు ఆందోళనలు నిర్వహించి, కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీకి ఖర్గే బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు.ఈ వివాదంపై బీజేపీ అగ్ర నాయకులూ స్పందించారు. ఖర్గేను కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. 'ఇది చాలా బాధాకరం. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంతగ్రాంతికరమైన విషయం ఏంటంటే.. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్‌లో చిన్న స్థాయి వ్యక్తి చేయలేదు. ఏకంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చేశారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర సీఎం సాకుకూలం.!



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26: ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ వివాదాన్ని పరిష్కరించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిరంతర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు (సోమవారం) ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథి గృహంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక భేటీ జరిగింది. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, అధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి డిజైన్‌పై చర్చించారు.

152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలనే తెలంగాణ ప్రతిపాదనపై చర్చించారు. 152 మీటర్ల ఎత్తులో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనం, ముంపును వివరాలతో సహా సీఎం రేవంత్‌రెడ్డి నివేదించారు. పరిహారం, పునరావాసంపై అధికారుల నివేదిక గురించి మహారాష్ట్ర సీఎంకు వివరించారు. 148 మీటర్ల ఎత్తులో ముంపు ప్రభావం తగ్గుతుందని, ఆ మేరకు ప్రాజెక్ట్ డిజైన్‌ను మార్చాలని కోరారు. 148 మీటర్ల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమని ఫడ్నవీస్ తెలిపారు. మహారాష్ట్రకు నష్టం లేకపోతే తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపు అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.

గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు 152 మీటర్ల ఎత్తు అవసరమని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ముంపు భూములకు మహారాష్ట్ర నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ గిరిజనుల సాగు, తాగునీటి అవసరాలను వివరించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై అధ్యయనానికి అధికారుల కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపు ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల అధికారుల అధ్యయనం తర్వాత తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఫడ్నవీస్‌ను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.

రాష్ట్రంలో కరువు రావాలని కోరుకుంటున్న బీఆర్ఎస్ నేతలు: ఎంపీ చామల



హైదరాబాద్, అక్టోబర్ 26: రాజకీయం చేయాలనే ఆలోచనే తప్పా ప్రజలపై బీఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రేమ లేదని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కరువు రావాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారని విమర్శించారు. అందుకోసం అబద్ధాలను వారు ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిమాక్ లేని దివానా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్త చేశారు.

గడ్డం పెంచి పెద్ద మనిషి అయ్యానని ఆయన అనుకుంటున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. మేడిగడ్డలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదని పెదవి విరిచారు. ఎల్ నినో నేపథ్యంలో అక్టోబర్ 28వ తేదీన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అందరి ఆలోచనల మేరకు నిర్ణయాం తీసుకుంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు.

గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం

సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 26: జిల్లాలోని గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది. ఓ వివాదానికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ సదరు మహిళ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన బేగం బి (35) అనే మహిళ గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కొన్ని రోజులుగా గ్రామంలో పక్కింటి వాళ్లతో డబ్బుల విషయమై మహిళకు గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.

ఇదే విషయమై రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు మహిళ వెళ్లింది. అయితే తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని బాధితురాలు ఆరోపించింది. దీంతో గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించింది. అక్కడ కూడా స్పందన లేకపోవడంతో మహిళ పురుగు మందు తాగినట్లు సమాచారం. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో పోలీసుల నిర్లక్ష్యంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై విచారణ జరపాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

సత్యనిష్ఠ ద్వారా సమృద్ధి సుసాధ్యం !

(అక్టోబర్ 26 - నవంబర్ 01, 2026 : "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు" సందర్భంగా)

ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమంటున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో/స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండా పోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్‌లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిత్తికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు విర్రిల్లడం విచారకరం.

అవినీతి రహిత నవ భారత నిర్మాణానికి?:

భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ఫిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో 2026, 26 అక్టోబర్ నుండి 01 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమా కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసరమని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది.

సత్యనిష్ఠ ద్వారా సమృద్ధి :

'సత్యనిష్ఠ ద్వారా సమృద్ధి (ప్రాబిటీ ఫర్ ప్రాస్పెరిటీ)" అనే థీమ్‌ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లబ్‌బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు.

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్(సివిసీ):

"సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్ఎ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.



-మధుపాళీ
9949700037

మాదకద్రవ్యాలపై మోదీ ప్రభుత్వ ఉక్కుపాదం: అస్సాం, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో 38 ప్రాంతాల్లో ఏకకాలంలో 'ఆపరేషన్ ట్రైడెంట్' దాడులు నిర్వహించిన ఎన్సీబీ

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:మోదీ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ విషయంలో 'ఆపరేషన్ ట్రైడెంట్' ను ప్రారంభించిన ఎన్సీబీ.. ఇందులో భాగంగా అస్సాం, మిజోరం, మణిపూర్‌లలో ఏకకాలంలో 38 బృందాల ద్వారా 38 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. మాదకద్రవ్యాల పట్ల మోదీ ప్రభుత్వం పాటిస్తున్న ఎట్టి పరిస్థితుల్లో సహించని (జీరో టాలరెన్స్) విధానానికి, కేవలం స్వాధీనానికే పరిమితం కాకుండా నెట్‌వర్క్ నిర్మూలన దిశగా తీసుకొచ్చిన వ్యూహాత్మక మార్పునకు అనుగుణంగా ఎన్సీబీ ఈ 'ఆపరేషన్ ట్రైడెంట్'ను చేపట్టింది. అస్సాం, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో సరిహద్దు దాటి పని చేస్తున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల ఆర్థిక మూలాలపై మూడు రాష్ట్రాల బహుళ ఏజెన్సీలు కలిసికట్టుగా ఈ భారీ దాడులు నిర్వహించాయి. మాదకద్రవ్యాల నియంత్రణ విజన్ డాక్యుమెంట్ (2026-2029) మార్గదర్శకాలకు అనుగుణంగా అంతర్జాతీయ సాయుధ, ఆర్థిక నెట్‌వర్క్‌లను మూలాల నుంచి పెకలించి వేయడానికి స్వాధీనం ఆధారిత విధానం నుంచి నెట్‌వర్క్ ఆధారిత, ఆర్థికంగా ఛిన్నభిన్నం చేసే నూతన అధ్యాయానికి ఈ ఆపరేషన్ నిదర్శనంగా నిలుస్తోంది.

సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి.. "మాదకద్రవ్యాల విషయంలో మోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మన ఏజెన్సీలు అక్టోబర్ 23న అస్సాం, మిజోరం, మణిపూర్‌లోని 38 ప్రాంతాల్లో ఏకకాలంలో విరుచుకుపడి దాడులు నిర్వహించి అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాను ధ్వంసం చేశాయి. ఈ ఆపరేషన్ ద్వారా రూ. 100 కోట్ల విలువైన హవాలా లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి.. 1424 బ్యాంకు ఖాతాలు స్తంభించాయి.. రూ. 17.82 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. ఇది 500 డిటోనేటర్లు, రూ. 12 లక్షల నగదు స్వాధీనంతో పాటు 18 మంది అరెస్టుకు దారితీసింది.

ఈ నెట్‌వర్క్ 'డెత్ ట్రయాంగిల్ కారిడార్' ద్వారా భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దుల గుండా మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తోంది. 31 డిసెంబర్ 2029 నాటికి ప్రతి మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యాన్ని సాధించడానికి భారత్ పూనిన భారీ ప్రతిజ్ఞకు ఈ సాయుధ దాడి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. మాదకద్రవ్యాల ముఠాల శవపేటికకు చివరి మేకు దిగే వరకు భారత్ ఈ దాడులను నిరంతరాయంగా కొనసాగిస్తుంది. కేంద్ర ఏజెన్సీలు, మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో కూడిన మాదకద్రవ్యాల నిరోధక బృందానికి నా హృదయపూర్వక అభినందనలు'' అని వ్యాఖ్యానించారు.

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) 2026 అక్టోబర్ 23 తెల్లవారుజామున 'ఆపరేషన్ ట్రైడెంట్'ను ప్రారంభించింది. బహుళ ఏజెన్సీల అసాధారణ సమన్వయానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆపరేషన్‌లో ఎన్సీబీ.. మిజోరం పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో (ఈడీ) కలసికట్టుగా పనిచేస్తూ ఒక ప్రధాన అంతర్జాతీయ మాదకద్రవ్యాల రవాణా ముఠా కార్యాచరణ, ఆర్థిక వ్యవస్థల వెన్నెముకను విరిచేందుకు ఏకకాలంలో భారీ దాడులు నిర్వహించింది. ఆపరేషన్ ట్రైడెంట్ అనేది మిజోరంలోని డ్రగ్స్ సూత్రధారులు, వారి సహచరులను లక్ష్యంగా చేసుకోవడానికి నిఘా సమాచార మార్పిడి, వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో వ్యవస్థాగత ఐక్యతకు ఒక కొత్త దిక్సూచిగా నిలిచింది. కేంద్ర, రాష్ట్ర రక్షణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య కొద్దిరోజులుగా సాగిన రహస్య ఆపరేషన్ ప్రారంభమైంది. నిఘా సమాచార క్రోడీకరణ, సంయుక్త లక్ష్యాల గుర్తింపు, ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమీక్షల అనంతరం ఈ ఆపరేషన్ రూపుదిద్దుకుంది. సిండికేట్‌ల లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లను, వాటి అక్రమ ఆర్థిక మూలాలను ఏకకాలంలో దెబ్బతీసేలా ఈ దాడులను పక్కాగా రూపొందించారు.

ఏకీకృత కమాండ్ వ్యవస్థ కింద పక్కా వ్యూహంతో ఈశాన్య భారతంలోని అస్సాం, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల పరిధిలోని ముందస్తుగా గుర్తించిన 38 ప్రాంతాలలో 38 బహుళ-ఏజెన్సీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. మిజోరంలోని ఐజ్వాల్, ఛంపై వంటి పట్టణ ప్రాంతాలు.. వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఇండో-మయన్మార్ సరిహద్దు వాణిజ్య పట్టణం జోఖావ్తార్‌లతో పాటు, మణిపూర్‌లోని చురాచంద్‌పూర్, అస్సాంలోని కాచర్ రవాణా కారిడార్‌లలోని అనుబంధ కార్యాచరణ కేంద్రాలను ఆయా బృందాలు చుట్టుముట్టాయి. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు, విస్తృతమైన ప్రాంతీయ వ్యాప్తి ఉన్నప్పటికీ శాఖల మధ్య నిలకడైన అసాధారణ సమన్వయం వల్ల అన్ని తనిఖీలు, విచారణలు, ఆర్థిక ఆడిట్‌లు ఏకకాలంలో జరిగాయి. ఇది నిందితులు పరారవ్వకుండా, అక్రమ ఆస్తులను దాచకుండా సమర్థవంతంగా నిరోధించింది.

సంక్షిప్త నేపథ్యం: అంతర్జాతీయ నార్కో-కార్టెల్ గుట్టురట్టు

మిజోరం పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లతో (ఈడీ) కలిసి అన్ని కోణాల్లో ఎన్సీబీ నిర్వహించిన సమగ్ర దర్యాప్తులో భాగంగా నిఘా ఆధారిత ముందస్తు (బ్యాక్‌వర్డ్), తదుపరి(ఫార్వర్డ్) లింకేజ్ విచారణల ఫలితంగా ఈ బహుళ-రాష్ట్ర ఆపరేషన్ ప్రారంభమైంది. నిరంతర విచారణ ద్వారా మయన్మార్ కేంద్రంగా పనిచేస్తున్న సూత్రధారి థాంగ్‌సిన్‌తుయాంగ్ అలియాస్ చిన్‌తుయాంగ్ అలియాస్ ట్లుఅంగా (ఎన్సీబీ, ఛంపై పోలీసులు, మిజోరం ఎక్సైజ్ శాఖలలో 10కి పైగా ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుడు) నేతృత్వంలోని అంతర్జాతీయ సిండికేట్ గుట్టురట్టయింది. ఈ ముఠా మయన్మార్ మిజోరం మణిపూర్ అస్సాం? త్రిపుర కారిడార్ ద్వారా మెథాంఫెటమైన్, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను భారత ప్రధాన భూభాగంతో పాటు బంగ్లాదేశ్‌కు అక్రమంగా రవాణా చేస్తోంది. దర్యాప్తు ప్రాథమిక దశలో ఈ మాదకద్రవ్యాల ముఠా ముఖ్య సూత్రధారులను అదుపులోకి తీసుకున్నారు:

ఢాంగ్‌సిన్‌తుయాంగ్ అలియాస్ చిన్‌తుయాంగ్ అలియాస్ ట్లుఅంగా (ప్రధాన సూత్రధారి): సుదీర్ఘ అంతర్రాష్ట్ర నిఘా, వ్యూహాత్మక ఆపరేషన్ల అనంతరం ఢిల్లీలో అరెస్టు చేశారు.

వుంగ్‌ఖాన్‌థాన్వా (ప్రధాన అనుసంధానకర్త): మయన్మార్ నుంచి వచ్చే మాదకద్రవ్యాల సరుకు రవాణా, వంపినీని పర్యవేక్షించే నిందితుడు. ఇతడిని అరెస్టు చేసి కఠినమైన 'పీఐటీఎన్‌డీపీఎస్' చట్టం కింద నిర్బంధించారు.

లాల్‌రాంవరి (ప్రధాన హవాలా నిర్వాహకురాలు): ఈమెను 08.08.2024న ఎన్సీబీ అరెస్టు చేసింది. దర్యాప్తులో ఈ నెట్‌వర్క్‌తో ముడిపడి ఉన్న దాదాపు రూ. 100 కోట్ల అక్రమ హవాలా లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. దీని ఆధారంగా ఈడీతో కలిపి సంయుక్త చర్యలు చేపట్టారు? అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్తంభింపజేశారు.

అబూ నలేహ్ అలియాస్ సైఫుద్దీన్ (అస్సాం కారిడార్ లాజిస్టిక్స్ హెడ్): ఇతడిని 20.11.2025న అస్సాంలోని కాచర్ ప్రాంతంలో అరెస్టు చేశారు. ఇతను అస్సాం కారిడార్ గుండా మాదకద్రవ్యాల రవాణాను పర్యవేక్షించే ప్రధాన భారతీయ నిర్వాహకుడు, అనేక ఎన్‌డీపీఎస్ కేసులతో సంబంధం కలిగి ఉన్నాడు.

ఈ అరెస్టుల ఆధారంగా చేపట్టిన క్షుణ్ణమైన ఆర్థిక విశ్లేషణ, డిజిటల్ ఫోరెన్సిక్స్ విచారణ ద్వారా ఇతర సహకార నెట్‌వర్క్‌లు, షెల్ కంపెనీలు, మనీ మ్యూల్స్‌తో కూడిన విస్తృతమైన అక్రమ వలయం బయటపడింది. ఇది చివరకు 'ఆపరేషన్ ట్రైడెంట్' అనే భారీ, ఏకకాల సమన్వయ దాడుల నిర్వహణకు ప్రాతివదికగా నిలిచింది

ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి



ఆదిలాబాద్, అక్టోబర్ 26: ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ 86 వ. వర్ధంతిని లింగాపూర్ మండల పరిధిలోని అన్ని గూడాల్లో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కొమురం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఎగరవేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆదివాసుల హక్కులు శధన కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడవి మారు బాయి భీమ్రావు. గ్రామ పటేల్ కేశే రావు. ఆత్రం భీమ్రావు. మాన్కుపటేల్. సీడం ఇస్రు .యువకులు. మహిళలు తదితరులు పాల్గొన్నారు

పెద్దపల్లిలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు రాకపోకలకు అంతరాయం

కరీంనగర్, అక్టోబర్ 26: పట్టణ అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఈ పనులను ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు. తొలుత జెండా చౌరస్తా వద్ద డ్రైనేజీ పనులు చేపడుతున్నందున జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తయ్యే వరకు సంబంధిత మార్గంలో రహదారిని మూసివేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, వాహనదారులు ఈ విషయాన్ని గమనించి, పనులు పూర్తయ్యే వరకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మంథని నర్సింగ్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, ఏఈ రాజ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్-21 కెనాల్‌ను రద్దు చేయాలని వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు

క్రిమిసంహారక మందు డబ్బాలతో నిరసన.. రైతులను సముదాయిస్తున్న అధికారులు



ఆదిలాబాద్, అక్టోబర్ 26: కెనాల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు వాటర్ ట్యాంక్ ఎక్కిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు చేతుల్లో క్రిమిసంహారక మందు డబ్బాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఎల్-21 కెనాల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ పైనుంచే నినాదాలు చేశారు.ఈ విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్, ఎస్సై, గ్రామ సర్పంచ్ వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకున్నారు. ట్యాంక్‌పై ఉన్న రైతులను కిందికి దింపేందుకు, వారిని సముదాయించేందుకు ప్రయత్నిస్తున్నారు.

చెన్నూర్‌లో మంత్రి వివేక్ మార్నింగ్ వాక్..

ఆదిలాబాద్, అక్టోబర్ 26: చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఇందులో భాగంగా సోమవారం వేకువజామున స్థానిక నాయకులతో కలిసి పట్టణంలో మార్నింగ్ వాక్ చేశారు.

ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల పురోగతిపై ఆరా తీశారు. రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నెదర్లాండ్స్‌తో వాణిజ్యం, పెట్టుబడులపై చర్చించిన కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు నెదర్లాండ్స్‌లో తన పర్యటనను ప్రారంభించారు. భారత్-నెదర్లాండ్స్ ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, పెట్టుబడుల్లో కొత్త అవకాశాలను అన్వేషించడం, అక్కడి భారతీయ సమాజంతో సంబంధాలను మరింత పెంపొందించుకోవడం లక్ష్యంగా కేంద్ర మంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ పర్యటనలో భాగంగా రోటర్‌డ్యామ్‌లో నౌకావాణిజ్యం, నరుకు రవాణా రంగాల ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఆమ్‌స్టర్‌డ్యామ్‌లోని ప్రవాస భారతీయులతో కేంద్ర మంత్రి ముఖాముఖి మాట్లాడారు. పలు మీడియా సంస్థల సమావేశాల్లోనూ ఆయన పాల్గొన్నారు.

రోటర్‌డ్యామ్ పర్యటనలో భాగంగా శ్రీ పీయూష్ గోయల్ అక్కడి పోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పోర్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బౌడెవిన్ సీమన్స్ ఆయన వెంట ఉన్నారు. ఐరోపాలోనే అతిపెద్దదైన రోటర్‌డ్యామ్ పోర్ట్... అంతర్జాతీయ వాణిజ్యం, గ్లోబల్ సప్లయి చెయిన్ కోసం అత్యంత కీలకమైనది. ఐరోపా మార్కెట్‌కు భారతీయ వస్తువులు రవాణా చేయడం కోసం ఈ పోర్టు ప్రధాన మార్గంగా ఉండటంతో, దీని వ్యూహాత్మక ప్రాధాన్యతను ఈ పర్యటన మరింతగా స్పష్టం చేసింది.

భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, ఐరోపాకు ప్రధాన ద్వారంగా నెదర్లాండ్స్ వ్యూహాత్మక ప్రాధాన్యతనూ రోటర్‌డ్యామ్ పోర్టు పర్యటన మరింత స్పష్టం చేసింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు భారీగా కొత్త అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో నెదర్లాండ్స్‌కు చెందిన అంతర్జాతీయ స్థాయి పోర్టులు, లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు, ఐరోపా మార్కెట్లతో కనెక్టివిటీ... వాణిజ్యాన్ని పెంచడానికి, భారత్-ఐరోపా సరుకు రవాణా వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడతాయి.

ఆమ్‌స్టర్‌డ్యామ్‌లోని వాల్డార్ఫ్ అస్టోరియా హోటల్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన హై-టీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు.

ఈ ముఖాముఖి సమావేశానికి దాదాపు 70 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో కూడిన భారతీయ సమాజం ఒకచోటకు చేరింది. అక్కడి ప్రవాస భారతీయులతో కేంద్ర మంత్రి నేరుగా మాట్లాడటానికి ఈ సమావేశం మంచి అవకాశం కల్పించింది.

భారత్-నెదర్లాండ్స్ మధ్య నన్నిహిత సంబంధాలను పెంపొందించడంలో భారతీయ సమాజం పోషిస్తున్న కీలక పాత్రను ఈ సమావేశం మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక, సాంస్కృతిక బంధాలు, ప్రజల మధ్య సంబంధాల బలోపేతంలో ప్రవాస భారతీయుల సహకారం ఎంతో కీలకమని ఇది పునరుద్ఘాటించింది.

వాణిజ్యం, పెట్టుబడులు, వాణిజ్యపరమైన సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో డచ్ భాగస్వాములతో నిరంతర చర్చల ఆవశ్యకతను శ్రీ పీయూష్ గోయల్ పర్యటన స్పష్టం చేసింది. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, భారత్-ఐరోపా ఆర్థిక అనుసంధానత నేపథ్యంలో సముద్ర మార్గాల ద్వారా సరుకుల రవాణా సహా పరస్పర ప్రయోజనకరమైన ఇతర రంగాల్లో మరింత పటిష్ఠ భాగస్వామ్యానికి గల అవకాశాలనూ ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఆర్‌బీఐ ఏర్పాటు చేసిన డేటా సెంటర్.. సైబర్ భద్రత శిక్షణ సంస్థకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26: ఒడిషాలోని భువనేశ్వర్‌లో భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బీఐ) ఏర్పాటు చేసిన డేటా సెంటర్, సైబర్ భద్రత శిక్షణ సంస్థను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరి సంక్షేమానికి మహాప్రభు పూరీ జగన్నాథుని ఆశీస్సులు కోరుతూ– నవ భారతానికి భువనేశ్వర్ ఓ కొత్త, కీలక సంస్థను బహూకరించిందని ఆయన అభివర్ణించారు. 'ఆర్‌బీఐ'తోపాటు ఈ రెండు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. "ఈ కేంద్రంతో ఒడిషా ప్రజలకే కాకుండా యావద్దేశానికీ ఎంతో ప్రయోజనం కలుగుతుంది" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

ఈ ప్రారంభోత్సవ విస్తృత ప్రాధాన్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ– దేశ పాలన విధానంలో ఒక మౌలిక మార్పును ఇది సూచిస్తున్నదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాధాన్యం, దాని పరిధిని విస్తరించడంతోపాటు చివరి అంచెదాకా నిరంతరాయ సేవల ప్రదానం తదితరాలపై అంశాలపై సమకాలీన పాలన ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ''పరిపాలనపై దేశ ప్రజల దృక్పథంలో వచ్చిన పరిణామాలకు నేటి కార్యక్రమమే నిదర్శనం'' అని ఆయన శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

సమతుల ప్రాంతీయ ప్రగతి, పేదల ఆత్మగౌరవం, ఏ ఒక్కరూ వెనుకబడకుండా చూడటంపై దృష్టి సారిస్తూ ప్రజోపయోగా, క్రియాశీల సుపరిపాలన దిశగా మార్పును ప్రధానమంత్రి వివరించారు. ఇప్పుడు ఎక్స్ ప్రెస్‌వేలతో చిన్న పట్టణాలకూ అనుసంధానం ఏర్పడుతోందన్నారు. ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు అనేక రాష్ట్రాలకు విస్తరించాయని, చిన్న పట్టణాల్లోనూ వైద్య కళాశాలలు ప్రారంభం అవుతున్నాయని గుర్తు చేశారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 1.75 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. డిజిటల్ అనుసంధానం మారుమూల ప్రాంతాలకూ విస్తరిస్తోందని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. ''జనజీవన సౌలభ్య కల్పన, వారి కలలకు తగిన కొత్త అవకాశాల కల్పనే నేడు సుపరిపాలన వాస్తవిక ధ్యేయం'' అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు.

దేశంలోని బ్యాంకులను 1960, 1970 దశకాలలో పేదలకు మేలు పేరిట బ్యాంకులను జాతీయం చేసినప్పటికీ, 2014 దాకా జనాభాలో సగానికి పైగా పేదలు ఆ వ్యవస్థకు వెలుపలే ఉండిపోయారని పేర్కొన్నారు. మరోవైపు మధ్యతరగతి వారికీ బ్యాంకు రుణాల మంజూరు అందని మానిపండుగా, చిన్న రైతులతోపాటు భూమిలేని పేదలు, మహిళలకు దుస్సాధ్యంగా ఉండేదని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయితే, దేశంలో నెలకొన్న ఈ దుస్థితిని ఆర్థిక సార్వజనీన ఆధునిక శకం మూర్తిగా మార్చివేసిందన్నారు. "డిజిటల్ బ్యాంకింగ్ దేశంలో నేడు ప్రతి ఒక్కరినీ 24 గంటల సేవల ప్రదానంతో అనుసంధానించింది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

అలాగే "డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా దేశంలోని ప్రతి కుటుంబం ఇవాళ లబ్ధి పొందుతోంది" అని శ్రీ మోదీ ప్రకటించారు. నిధుల స్వాహా మాటే నేడు వినిపించడం లేదని, ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల్లో ప్రతి రూపాయి ఇప్పుడు లబ్ధిదారుల ఖాతాకు యథాతథంగా చేరిపోతున్నదని వివరించారు. ''దేశంలో దాదాపు 60 కోట్ల జన్‌ధన్ పేరిట పొదుపు ఖాతాలు తెరవడం వల్లే ఈ ప్రగతి సాధ్యమైంది'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఎటువంటి పూచీకత్తు ఇవ్వలేని వ్యక్తులకూ ఇప్పుడు వ్యాపార రంభానికి స్వల్ప వడ్డీతో అధికారిక రుణం లభిస్తున్నదని ప్రధాన మంత్రి గుర్తుచేశారు. లక్షిత చర్యల ద్వారా చిన్న పారిశ్రామికవేత్తలు, సంప్రదాయ కళాకారులు, వీధి వ్యాపారులు, అనంఘటిత కార్మికులు పురోగమిస్తుండటాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారి ముద్రా యోజన కింద 13 కోట్ల మంది పారిశ్రామికవేత్తలుగా మారారని చెప్పారు. 'పీఎం స్వానిధి', పీఎం విశ్వకర్మ పథకం తదితరాల ద్వారా లక్షలాది వీధి వ్యాపారులు, నిపుణ కళాకారులకు రుణాలు లభించాయన్నారు. ఇక దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది గ్రామీణ మహిళలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్వయం సహాయ సంఘాలకు బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయల మేర ఆర్థిక సహాయం లభించిందని పేర్కొన్నారు. ''వారంతా తొలిసారి అధికారిక బ్యాంకింగ్ సేవల ప్రయోజనం పొందగలిగారు'' అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

నేడు ఆత్మగౌరవం, స్వావలంబనకు ప్రతీకగా నిలిచిన కోట్లాది రూపే కార్డులు దేశంలోని ప్రతి పౌరునికీ అందని మానిపండుగా, చిన్న రైతులతోపాటు భూమిలేని పేదలు, మహిళలకు దుస్సాధ్యంగా ఉండేదని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయితే, ఒకనాడు డెబిట్-క్రెడిట్ కార్డులు కేవలం ధనవంతులకే పరిమిత మయ్యాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రూపాంతరీకరణకు బ్యాంకింగ్ వర్గమే కారణమని ప్రధానమంత్రి కొనియాడారు. భారత రిజర్వు బ్యాంకు, వాణిజ్య బ్యాంకులు, దేశంలోని ప్రతి బ్యాంక్ ఉద్యోగి సమష్టి కృషే అందుకు కారణమని ఆయన కొనియాడారు. "ఈ ఘనతలో మీకందరికీ వాటా ఉంది" అని ప్రధాని మోదీ అభినందించారు.

'పౌర దేవోభవ' తారకమంత్రంగా ఆర్థిక సాధికారత సహా సామాజిక భద్రత వలయం అసాధారణంగా విస్తరించిందని ప్రధానమంత్రి వివరించారు. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ– 'అటల్ పెన్షన్ యోజన' కింద ఒడిషాలో 38 లక్షలు సహా 9 కోట్ల మంది పౌరులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే, 2 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం 20 రూపాయల వార్షిక ప్రీమియంతో 'పీఎం సురక్షా బీమా యోజన' లభిస్తున్నదని చెప్పారు. సంవత్సరానికి 450 రూపాయల లోపు ప్రీమియంతో 'పీఎం జీవన్ జ్యోతి యోజన' కింద జీవిత బీమా రక్షణ లభిస్తున్నదని వెల్లడించారు. ఒకప్పుడు బీమా అంటే విలాసంగా పరిగణనలో ఉండేదని, నేడు పేద-మధ్యతరగతి ప్రజలకూ ఈ సౌలభ్యం కలిగిందని పేర్కొన్నారు. లోగడ ఇలాంటివాటిపై ప్రభుత్వాలు పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో భారీ ప్రకటనలతో ఊదరగొట్టేవని గుర్తుచేశారు. ఇవాళ ఎలాంటి ఆర్భాటానికీ తావులేకుండా కష్టకాలంలో గల కుటుంబాలకు రూ. 25,000 కోట్లకు పైగా క్లెయిమ్‌లను నిశ్శబ్దంగా పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. "సుపరిపాలనంటే ఇదే!" అని శ్రీ మోదీ నొక్కి చెప్పారు.

గడచిన దశాబ్ద కాలంలో బ్యాంకింగ్ అందుబాటులో లేని ప్రజలందరికీ ఆ సేవల ప్రదానంపై దృష్టి సారించామని ప్రధానమంత్రి చెప్పారు. ఇక రాబోయే దశాబ్దంలో ఒడిషాలో ఇవాళ ప్రారంభించిన డేటా సెంటర్ ద్వారా, పటిష్ట కంప్యూటింగ్ వ్యవస్థల మద్దతుతో బ్యాంకింగ్‌ను మరింత సమర్థం, విశ్వసనీయంగా మార్చడంపై శ్రద్ధ చూపుతామని పేర్కొన్నారు. ఇక ఆధునిక యుద్ధరీతులు నేడు ప్రగతిపై సైబర్ దాడుల ద్వారా ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ప్రధానమంత్రి హెచ్చరించారు. ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా ఏ దేశమైనా తన ఆర్థిక వ్యవస్థను సైబర్ దోపిడీదారులు, ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవడానికి ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. కాలం చెల్లిన శిక్షణోపకరణాల స్థానంలో ఆధునిక మౌలిక సదుపాయాలు, నివుణ మానవ వనరులను సమకూర్చుకోవాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. ''ఈ సందర్భంలోనే నేటి ఆధునిక సైబర్ భద్రత శిక్షణ సంస్థ పాత్ర కీలకమవుతుంది'' అని ప్రధాని మోదీ వివరించారు.

వికసిత భారత్ సంకల్ప సాకారంలో తూర్పు భారతం శక్తిమంతమైన ప్రగతి చోదకశక్తి కాగలదని ప్రధానమంత్రి చెప్పారు. ఒడిషాలో ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యాన పురోగమన వేగం పుంజుకోవడాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గనుల నుంచి మైక్రోచిప్‌ల దాకా కొత్త భవిష్యత్ ప్రగతి గాథను లిఖించేందుకు ఆ రాష్ట్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు ఈ మేరకు తన సంప్రదాయ ఖనిజాధారిత పరిశ్రమలను సెమికండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, ఆధునిక కంప్యూటింగ్ వంటి కొత్త వ్యవస్థలతో జత చేస్తోందని గుర్తుచేశారు. ఈ కొత్త బాటలో నడవడం ద్వారా అపార అవకాశాలు అందివస్తాయని, రాష్ట్ర యువత కలలన్నీ సాకారం కాగలవని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. చివరగా– వండుగ శుభాకాంక్షలు తెలియజేసి, 'జై జగన్నాథ్' అని నినదిస్తూ– '' గనుల నుంచి మైక్రోచిప్‌ల దాకా ఒడిషా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తోంది చూడండి'' అని ధీమా వెలిబుచ్చుతూ శ్రీ మోదీ తన ప్రసంగం ముగించారు.

బాలోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం, అక్టోబర్ 26: ఖమ్మం నగరంలో నవంబర్ 11, 12వ తేదీలలో ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్, వారిది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి బాలోత్సవ పోటీలకు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తో కలిసి బాలోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో రాష్ట్ర స్థాయి బాలోత్సవ పోటీలను నిర్వహించి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు.

ఉమ్మడి జిల్లా, రాష్ట్రంలోని నలుమూలల నుంచి పిల్లలు ఈ బాలోత్సవంలో పాల్గొనాలని కోరారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

వారి ఆశయాల సాధనకు కృషి చేయాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



కరీంనగర్, అక్టోబర్ 26:మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ నందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అత్యంత ముఖ్యమైన గ్రంథమైన రామాయణాన్ని రచించారని తెలిపారు. రామాయణం ద్వారా సమాజానికి ఎన్నో విలువలను అందించారని పేర్కొన్నారు.

ఆదర్శ మానవుడికి ఉండాల్సిన లక్షణాలు, మానవ సంబంధాలు, నైతిక విలువలను రామాయణం ద్వారా మహాకవి వాల్మీకి బోధించారని కలెక్టర్ అన్నారు. ఆయన రచించిన రామాయణం కారణంగా దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిపడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూనిక్ పెట్టుబడుల మోసం.. ఐదుగురు అరెస్ట్!

నెలవారీ పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో వసూళ్లు



కరీంనగర్, అక్టోబర్ 26:యూనిక్ కంపెనీ పేరుతో పెట్టుబడుల మోసానికి పాల్పడిన కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు ఐదుగురిని పట్టుకున్నారు. కరీంనగర్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 212/2026 కేసులో ఈ చర్యలు చేపట్టారు. నెలవారీ పెట్టుబడి పథకాలు, స్థిర డిపాజిట్లు, రియల్ ఎస్టేట్, హోటల్ వెకేషన్ ప్యాకేజీల పేరుతో ప్రజల నుంచి డబ్బులు సేకరించి మోసం చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కైలాష్ రాయ్.. యూనిక్ మెర్కంటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, స్వయం మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ పేర్లతో వివిధ పెట్టుబడి పథకాలు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజల నుంచి పెట్టుబడులు సేకరించి బాండ్ పత్రాలు ఇచ్చినట్లు సమాచారం.

2019లో పథకాల గడువు ముగిసినప్పటికీ పెట్టుబడిదారులకు డబ్బులు తిరిగి చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం కోవిడ్ కారణంగా నష్టాలు వచ్చాయంటూ 2020 లో కంపెనీని మూసివేసినట్లు విచారణలో వెల్లడైంది. కరీంనగర్ జిల్లాలోనే సుమారు రూ.26 కోట్ల నుంచి రూ.28 కోట్ల మేర మోసం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

ఈ కేసులో గూడపాటి గాంధీ, మాకలసోంవల్లి కరియప్ప, ఉల్లిగడ్డల సంగప్ప (హైదరాబాద్), కొమిరె భూమా గౌడ్ (నిజామాబాద్), యేదెళ్ల రమేష్ (పెద్దపల్లి)లను పోలీసులు పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కైలాష్ రాయ్ ప్రస్తుతం ఆదిలాబాద్ జైలులో ఉన్నట్లు సమాచారం.

యూనిక్ కంపెనీ పెట్టుబడి పథకాలలో డబ్బులు పెట్టి నష్టపోయిన బాధితులు తమకు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా నీసీఎన్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి కేసు దర్యాప్తును కొనసాగించనున్నట్లు తెలిపారు.

"రాష్ట్ర రాజధానుల నుండి మనం నగరాలను నడపలేము"

నీతి ఆయోగ్ సభ్యులు శ్రీ రాజీవ్ గౌబా పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:2వ జాతీయ పట్టణ సదస్సు ముగింపు సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యులు శ్రీ రాజీవ్ గౌబా తన ప్రసంగంలో, 'విక్షిత్ భారత్ ఏ 2047' దార్శనికతను సాకారం చేసుకోవడానికి పట్టణ పరిపాలన, ప్రణాళిక మరియు ఆర్థిక రంగాలలో సమగ్ర సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

భారతదేశంలో కొనసాగుతున్న జనాభా మరియు పట్టణ పరివర్తన స్థాయిని నొక్కిచెబుతూ, భారతదేశ జనాభా అనేక దశాబ్దాల పాటు పెరుగుతూనే ఉంటుందని, 2060 నాటికి సుమారు 165 కోట్ల వద్ద స్థిరపడుతుందని శ్రీ గౌబా పేర్కొన్నారు. 2050 నాటికి భారతదేశ జనాభాలో దాదాపు సగం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తారని అంచనా వేయడంతో, పట్టణ జనాభా ప్రస్తుతం ఉన్న సుమారు 50 కోట్ల నుండి 85 కోట్లకు పెరుగుతుందని అంచనా. పట్టణ జనాభా యొక్క మౌలిక సదుపాయాలు, గృహావసతి మరియు ప్రాథమిక సేవల అవసరాలను తీర్చడానికి, నగరాల ప్రణాళిక, పరిపాలన మరియు ఆర్థిక వనరుల కేటాయింపు విధానాలలో ప్రాథమిక మార్పు అవసరం.

ప్రతిభ, మూలధనం మరియు ఆలోచనలు ఒకచోట కలిసే ఆర్థిక వృద్ధికి నగరాలే పునాదులని అభివర్ణిస్తూ, ప్రణాళికా బద్ధమైన పట్టణ నివాసాల విషయంలో భారతదేశానికి గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ, స్వాతంత్ర్యం తర్వాత నగరాలు సాపేక్షంగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన గమనించారు. 2014 తర్వాత, స్మార్ట్ సిటీస్, అమృత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మరియు పట్టణ జీవనోపాధి మిషన్ వంటి అనేక పెద్ద కార్యక్రమాల ద్వారా సమన్విత ప్రయత్నాలు జరిగాయి. పట్టణ రంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 రెట్లు పెరిగాయి. మెట్రో రైలు మరియు బస్సు వ్యవస్థలలో సుమారు ?3.7 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టబడ్డాయి.

నగరాలను వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి 2025-26 బడ్జెట్‌లో ప్రకటించిన -1 లక్ష కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను, అలాగే ఐదేళ్ల కాలానికి 7 నగర ఆర్థిక ప్రాంతాలకు ఒక్కొక్కదానికి ?5,000 కోట్ల చొప్పున ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపును ప్రస్తావిస్తూ, ఆయన నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ కార్యక్రమాన్ని వివరించారు.

సేవల పంపిణీని మెరుగుపరచడానికి మరియు సమర్థవంతమైన పౌర భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి, నగర ప్రభుత్వాలకు నిజమైన అర్థంలో సాధికారత కల్పించడం అత్యవసరం అని శ్రీ గౌబా నొక్కి చెప్పారు. నీతి ఆయోగ్ మరియు గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఓనీఊజం) సంయుక్తంగా రూపొందించిన 'సమర్థవంతమైన నగర పాలన దిశగా పయనం' అనే నివేదికను ప్రస్తావిస్తూ, నగరాల్లో 5 సంవత్సరాల పదవీకాలంతో ప్రత్యక్షంగా ఎన్నికైన మేయర్లు ఉండాలని, మేయర్-ఇన్-కౌన్సిల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని మరియు సకాలంలో మున్సిపల్ ఎన్నికలు జరిగేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. 74వ సవరణకు అనుగుణంగా, మాస్టర్ ప్లానింగ్, నీటి సరఫరా, అగ్నిమాపక సేవలు మరియు ట్రాఫిక్‌తో సహా మొత్తం 18 విధులను పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్రాలు బదిలీ చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్ర రాజధానుల నుండి నగరాలను సమర్థవంతంగా పాలించలేమని, స్థానిక అవసరాలకు స్పందించడానికి నగర ప్రభుత్వాలకు అధికారం మరియు సంస్థాగత సామర్థ్యం ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ఇది మాత్రమే అర్థవంతమైన పౌర భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తుంది.

మున్సిపల్ ఆదాయాలు తక్కువగా ఉన్నాయని గమనించిన శ్రీ గౌబా, ఆస్తి పన్ను మరియు వినియోగదారుల ఛార్జీల వసూళ్లను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. పట్టణ స్థానిక సంస్థలకు (జఒఃలకు) కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చే నిధులు గత కేటాయింపుల కంటే రెట్టింపుకు పైగా పెరిగాయని, వాటి వాటా 36% నుండి 45%కి పెరిగిందని, అయినప్పటికీ రాష్ట్రాల నుండి నగరాలకు నిధుల బదిలీ తక్కువగానే ఉందని ఆయన ఎత్తి చూపారు. రాష్ట్ర ఆర్థిక సంఘాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని, పట్టణ స్థానిక సంస్థలకు తగినంత ఆర్థిక బదిలీని తప్పనిసరిగా నిర్ధారించాలని ఆయన అన్నారు.

పట్టణ ప్రణాళిక మరియు గృహనిర్మాణంపై ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రణాళికా విధానాన్ని సమూలంగా మార్చాల్సిన అవసరాన్ని శ్రీ గౌబా నొక్కి చెప్పారు. భూమి సరఫరాను పరిమితం చేస్తూ, నివాస మరియు వాణిజ్య వినియోగదారులకు ఖర్చులను పెంచే కఠినమైన ఎఫ్ఏఆర్ (ఈంఖీ)లు మరియు భవన నిర్మాణ నిబంధనలను తొలగించడానికి సంస్కరణలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గృహనిర్మాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాల కోసం భూమి సరఫరాను పెంచి, ఖర్చులను తగ్గించడానికి మిశ్రమ వినియోగ జోనింగ్, రవాణా కేంద్రాల చుట్టూ అభివృద్ధి మరియు భూ సమీకరణను అవలంబించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. వలస కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, విద్యార్థులు మరియు యువ నిపుణుల కోసం అందుబాటు ధరలలో అద్దె గృహాల ప్రాముఖ్యతను ఆయన ఎత్తి చూపారు. అద్దె గృహాల సరఫరాను పెంచడానికి మోడల్ టెనెన్సీ చట్టాన్ని స్వీకరించాలని రాష్ట్రాలను ఆయన కోరారు.

సింగరేణి బలోపేతానికి సమగ్ర ప్రణాళిక..

పదేళ్లు పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు..
కీలక ఖనిజాల తవ్వకాల రంగంలోకి విస్తరించాలి..
జీఎంల సమావేశంలో కీలక దిశానిర్దేశం..
ఉత్పత్తి వ్యయం తగ్గించాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క!

కరీంనగర్, అక్టోబర్ 26: సింగరేణి కాలరీస్ సంస్థను బలోపేతం చేసి, భవిష్యత్తు తరాలకు ఉపాధి భద్రత కల్పించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఉత్పాదకతను పెంచడం, కొత్త గనులను అభివృద్ధి చేయడంతోపాటు రాగి, బంగారం, వెనేడియం, లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణ, తవ్వకాల రంగంలోకి విస్తరించాలని దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆదివారం రాత్రి సింగరేణికి చెందిన 66 మంది జనరల్ మేనేజర్లతో నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. సంస్థ సీఎండీ, చైర్మన్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, కొత్త గనుల అభివృద్ధి, ఉత్పత్తి వ్యయ నియంత్రణ, భవిష్యత్తు విస్తరణ తదితర అంశాలపై చర్చించారు.

గత పదేళ్లపాటు సింగరేణి విస్తరణను పట్టించుకోకుండా, కొత్త బొగ్గు బ్లాకులు అందకుండా చేసి సంస్థకు నష్టం కలిగించినవారే ఇప్పుడు సింగరేణి పరిస్థితిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. బొగ్గు ఉత్పత్తి తగ్గుతోందని, 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని, సంస్థకు భవిష్యత్తు లేదని ప్రచారం చేస్తున్నవారు గతంలో ఏం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సంస్థ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకోకుండా, విస్తరణకు ఆటంకాలు కల్పించినవారు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

సుమారు 42 వేల మంది శాశ్వత ఉద్యోగులతోపాటు మరో 34 వేల నుంచి 36 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సింగరేణిపై ఆధారపడి ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఇంతమంది జీవనోపాధితో ముడిపడిన సంస్థను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు.

సింగరేణి బొగ్గు సరఫరా చేయలేకపోతోందంటూ విమర్శలు చేయడం సరికాదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే సమయంలోనే వాటికి అవసరమైన బొగ్గు కేటాయింపులను నిర్ధారించుకోవాలని సూచించారు. తగిన కేటాయింపులు లేకుండానే విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా బాధ్యతలను సింగరేణిపై పెట్టడం వల్ల సమస్యలు తలెత్తాయని వివరించారు. గతంలో కుదుర్చుకున్న సరఫరా ఒప్పందాలు, అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం అధికంగా ఉంటే మార్కెట్‌లో ఇతర సరఫరాదారులతో పోటీ పడటం కష్టమవుతుందని భట్టి విక్రమార్క హెచ్చరించారు. తక్కువ ధరకు బొగ్గు లభించే చోట వినియోగదారులు కొనుగోలు చేసే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ధరలు పోటీకి అనుగుణంగా లేకపోతే సింగరేణి మార్కెట్‌ను కోల్పోయే ప్రమాదం ఉందని, దాని ప్రభావం ఉద్యోగుల భవిష్యత్తుపైనా పడుతుందని పేర్కొన్నారు. సంస్థ ఆర్థికంగా బలోపేతమై లాభదాయకంగా పనిచేస్తేనే ప్రస్తుత కార్మికులతోపాటు భవిష్యత్తు తరాలకు ఉపాధి భద్రత కల్పించగలమని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో బొగ్గుపైనే ఆధారపడకుండా సింగరేణి కార్యకలాపాలను ఇతర ఖనిజాల రంగంలోకి విస్తరించాలని భట్టి విక్రమార్క సూచించారు. సౌర విద్యుత్, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, పంప్డ్ స్టోరేజీ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో థర్మల్ విద్యుత్, బొగ్గు డిమాండ్‌లో వచ్చే మార్పులను ముందుగానే అంచనా వేయాలని అన్నారు. శతాబ్దానికి పైబడిన గనుల తవ్వకం అనుభవాన్ని ఉపయోగించుకుని రాగి, బంగారం, వెనేడియం, లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లోకి ప్రవేశించాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వం దిశానిర్దేశంలో సింగరేణిని దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిపేందుకు సమష్టిగా కృషి చేస్తున్నామని సీఎండీ, చైర్మన్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి తెలిపారు. జనరల్ మేనేజర్లతో ఇలాంటి ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడం సింగరేణి చరిత్రలో తొలిసారని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో కొత్త బొగ్గు గనులను దక్కించుకున్నామని వివరించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జైపూర్‌లో కొత్త థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటుతోపాటు శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు సంస్థ సాధించిన ప్రగతి నివేదికను ప్రదర్శించారు. సింగరేణి చేపడుతున్న కార్యక్రమాలను వీడియో రూపంలోనూ వివరించారు.

శిల్ప సమాగమ్ మేళా 2026-గౌహతి



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:గౌహతిలో జరుగుతున్న శిల్ప సమాగమ్ మేళా (ఫూఓ) స్థానికులలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. వేలాది మంది సందర్శకులు భారతదేశపు సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన సాంప్రదాయ హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తుల వారసత్వాన్ని వీక్షించారు.

అక్టోబర్ 21న ప్రారంభమైన ఈ మేళా, అస్సాం రాష్ట్ర రాజధాని గౌహతిలో వరుసగా 5వ రోజు కూడా చుట్టుపక్కల ప్రాంతాల నుండి సందర్శకులను ఆకర్షిస్తోంది.

అంతేకాకుండా, సందర్శకులు రకరకాల ప్రత్యేకమైన మరియు రంగురంగుల హస్తకళలు, చేనేత వస్తువులను కొనుగోలు చేయడానికి మేళాకు తరలిరావడంతో స్టాల్ యజమానులు మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ మేళా వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తుంది.

అంతేకాకుండా, వివిధ రకాల విశిష్టమైన మరియు రంగురంగుల హస్తకళలు, చేనేత వస్తువులను కొనుగోలు చేయడానికి సందర్శకులు మేళాకు తరలిరావడంతో, స్టాల్ యజమానులు మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. మహిళలు మరియు ఇతర కళాకారుల జీవనోపాధిని బలోపేతం చేయడానికి సహాయపడే వస్తువులను నేరుగా కొనుగోలు చేసే అవకాశాన్ని ఈ మేళా వినియోగదారులకు అందిస్తుంది.

8 రోజుల పాటు జరిగే శిల్ప్ సమాగమ్ మేళా 2026, గౌహతిలోని ఖానాపారా, ఫార్మ్ గేట్ వద్ద ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంటుంది.

2026-27 ఆర్థిక సంవత్సరంలో సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న శిల్ప్ సమాగమ్ మేళా సిరీస్‌లో ఇది రెండవది.

ఈ మేళా భారతదేశపు గొప్ప మరియు విభిన్నమైన సాంప్రదాయ హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తుల వారసత్వాన్ని ప్రదర్శిస్తుందని, అలాగే ఈశాన్య రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకచోట చేర్చుతోందని మంత్రిత్వ శాఖలోని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

దేశంలోని ఇతర ప్రాంతాల కళాకారులతో పాటు, ఈశాన్య రాష్ట్రాల కళాకారులు కూడా పాల్గొనడం వల్ల, భారతదేశపు కళాత్మక సంప్రదాయాలు, దేశీయ హస్తకళలు మరియు సాంస్కృతిక వారసత్వంలోని వైవిధ్యాన్ని సందర్శకులు ఆస్వాదించే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు.

సాంప్రదాయ జ్ఞానాన్ని, హస్తకళా పద్ధతులను పరిరక్షించడంలో తమ పనితో తోడ్పడే కళాకారుల నైపుణ్యాలు, సృజనాత్మకత పట్ల మరింత ప్రశంసను ప్రోత్సహించడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన అన్నారు.

లక్షిత వర్గాలకు చెందిన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను భౌతిక దుకాణాలు మరియు ఈ-కామర్స్ వేదికల ద్వారా విక్రయించడాన్ని సులభతరం చేసే లక్ష్యంతో చేపట్టిన 'భారత్-ట్యూలివ్' (సాంప్రదాయ కళాకారుల అభ్యున్నతి జీవనోపాధి కార్యక్రమం)ను ప్రోత్సహించడం ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆ అధికారి ఇంకా తెలిపారు.

విస్తృత మార్కెట్లు మరియు డిజిటల్ మాధ్యమాలకు ప్రాప్యతను ప్రోత్సహించడం ద్వారా, ఈ కార్యక్రమం మార్కెట్ అనుసంధానాలను బలోపేతం చేయడం, వినియోగదారులను చేరుకోవడం మరియు కళాకారులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి అదనపు అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఇది కళాకారులను, వారి ఉత్పత్తులను అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల మార్కెట్లతో అనుసంధానించడం ద్వారా సాంప్రదాయ కళలు మరియు హస్తకళల పరిరక్షణకు, ప్రోత్సాహానికి కూడా మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు.

శిల్ప సమాగమ్ మేళా అనేది మంత్రిత్వ శాఖ యొక్క ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఇది మంత్రిత్వ శాఖకు చెందిన మూడు జాతీయ సంస్థలైన నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ సఫాయి కర్మచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మరియు నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలఎ మెంట్ కార్పొరేషన్ లతో అనుబంధం ఉన్న చేతివృత్తుల వారికి మరియు లబ్ధిదారులకు మార్కెటింగ్ మద్దతును అందించడానికి ఉద్దేశించబడింది.

2026 మొదటి ఎడిషన్ కర్ణాటకలోని మైసూరులో గల దసరా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తొమ్మిది రోజుల పాటు జరిగింది. ఈ మేళాకు వేలాది మంది సందర్శకులు తరలిరావడంతో, అక్టోబర్ 19న మైసూరులో ఇది ముగిసింది.

గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" (అందరితో కలిసి, అందరి అభివృద్ధి) అనే సూత్రం యొక్క దార్శనికతతో, ఈ మేళా షెడ్యూల్డ్ కులాలు , ఇతర వెనుకబడిన తరగతులు , సఫాయి మిత్రులు మరియు డినోటిఫైడ్ ట్రైబ్స్ కు చెందిన చేతివృత్తుల వారి ఆర్థిక సాధికారతను ప్రోత్సహిస్తోంది.

ఈ మేళా, ఈ వర్గాల ప్రజలు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేక వేదికను అందిస్తోంది.

కొరియా పర్యటన సందర్భంగా కొరియా పరిశ్రమకు భారతదేశ నౌకా నిర్మాణ అవకాశాలను వివరించనున్న సర్బానంద సోనోవాల్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ రోజు నుండి దక్షిణ కొరియాలో తన నాలుగు రోజుల పర్యటనను ప్రారంభించారు. రెండు దేశాలు నౌకా నిర్మాణ సహకారాన్ని విస్తరించుకోవడానికి మరియు 2047 నాటికి ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి నౌకా నిర్మాణ దేశాలలో ఒకటిగా నిలవాలనే భారతదేశ లక్ష్యం దిశగా అడుగులు వేయడానికి కృషి చేస్తున్న తరుణంలో, కొరియా పరిశ్రమకు భారతదేశ సముద్ర రంగ అవకాశాలను ఆయన వివరిస్తున్నారు.

సోనోవాల్ తన పర్యటనను బుసాన్‌లో ప్రారంభించారు. కొరియా సముద్ర పరిశ్రమకు కేంద్రంగా పిలువబడే ఈ కార్యక్రమంలో, కొరియా నౌకా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న భారతీయ నిపుణులతో సంభాషణ జరిగింది. దక్షిణ కొరియాలోని భారత రాయబారి గౌరంగలాల్ దాస్, ఈ సమావేశానికి స్వాగతం పలికి, శాంసంగ్ హెవీ ఇండస్ట్రీస్, హన్వా ఓషన్, హెచ్‌డి హ్యుందాయ్, డివిన్‌వి మరియు ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్‌కు చెందిన ప్రతినిధులతో కూడిన బృందాన్ని పరిచయం చేశారు.

ప్రపంచంలోని అత్యంత అధునాతన నౌకా నిర్మాణ వ్యవస్థలలో ఒకటైన కొరియాలో మీ ఉనికి భారతదేశానికి గర్వకారణం," అని సోనోవాల్ అన్నారు.

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ భారతదేశ పర్యటన సందర్భంగా ఏప్రిల్‌లో ఇరు దేశాలు ఆమోదించిన ఫ్రేమ్‌వర్క్‌ను కేవలం ఒక ప్రభుత్వ ఒప్పందంగా మాత్రమే కాకుండా చూడాలని ఆయన వారిని కోరారు. వాయేజెస్ (ఖూజంఉఖూ) అని పిలువబడే ఈ ఫ్రేమ్‌వర్క్, నౌకా నిర్మాణం, షిప్పింగ్ మరియు సముద్ర లాజిస్టిక్స్‌లో సహకారాన్ని కలిగి ఉంటుంది.

''మీరు వాయేజెస్‌ను కేవలం ఒక ప్రభుత్వ ఫ్రేమ్‌వర్క్‌గా కాకుండా, మీ వృత్తిపరమైన అభివృద్ధికి మరియు భారతదేశ సముద్ర భవిష్యత్తుకు ఒక వేదికగా చూడాలని నేను కోరుకుంటున్నాను," అని సోనోవాల్ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యొక్క మారిటైమ్ ఇండియా విజన్ 2030 మరియు మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 కింద, నౌకా నిర్మాణం, నౌకా మరమ్మత్తు, సముద్ర తయారీ మరియు లాజిస్టిక్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా పోటీపడే కేంద్రంగా మారాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుందని సోనోవాల్ అన్నారు. భారత క్యాబినెట్ సెప్టెంబర్ 2025లో ఈ రంగానికి పలు విధాన ప్రోత్సాహకాలను ఆమోదించింది.

సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా సందీ బెన్సన్ రాజు

పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్, అక్టోబర్ 26: సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా సందీ బెన్సన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆయన అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సందీ బెన్సన్ రాజుకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సేవాదళ్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా సందీ బెన్సన్ రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి యూసఫ్ జమీ, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ అన్న, డీసీసీ అధ్యక్షుడు నాగేశ్ రెడ్డి, గడుగు గంగాధర్, మనాల మోహన్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, సేవాదళ్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో సేవాదళ్ కార్యకర్తలను చురుకుగా భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు.

పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నాయకులు, కార్యకర్తల సహకారంతో సేవాదళ్ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని సందీ బెన్సన్ రాజు స్పష్టం చేశారు


25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థుల కలయిక

కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనం.. గురువులకు సత్కారం

నిజామాబాద్, అక్టోబర్ 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1980?1981 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కుటుంబ సమేతంగా కలుసుకున్నారు. ఆదివారం మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఉన్న రెడ్డి కల్యాణ మండపంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ప్రస్తుతం తాము కొనసాగిస్తున్న వృత్తులు, హోదాలను ఒకరికొకరు పరిచయం చేసుకుని, గత అనుభవాలను పంచుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందోత్సాహాల మధ్య సమ్మేళనాన్ని కొనసాగించారు.

పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి ఆనందంగా గడిపారు. తమకు పాఠాలు బోధించిన గురువులను గుర్తు చేసుకున్నారు. సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు పరస్పరం సత్కరించుకుని, గురువులకు పాదాభివందనం చేశారు. తమ మధ్య ఉన్న స్నేహబంధం జీవితాంతం కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థుల పిల్లలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రచారం 6ను చురుకుగా అమలు చేస్తోంది



న్యూఢిల్లీ, అక్టోబర్ 26:నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ , దాని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు స్వయంప్రతిపత్తి సంస్థలతో కలిసి, ప్రత్యేక ప్రచారం 6ను చురుకుగా అమలు చేస్తోంది.

మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థలు, పరిశుభ్రత, సమర్థవంతమైన రికార్డుల నిర్వహణ, కార్యాలయ స్థలాన్ని గరిష్టంగా వినియోగించుకోవడం మరియు పెండింగ్‌లో ఉన్న విషయాలను పరిష్కరించడం వంటి నిరంతర ప్రయత్నాలతో, గుర్తించిన లక్ష్యాలలో సుమారు 60-70% పురోగతిని సాధించాయి.

ప్రధాన కార్యకలాపాలలో కార్యాలయాలు, కారిడార్లు మరియు క్యాంటీన్లలో పరిశుభ్రతా కార్యక్రమాలు; భౌతిక రికార్డులను సమీక్షించి, పనికిరాని వాటిని తొలగించడం; అనవసరమైన సామగ్రిని తొలగించడం; మరియు వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-వ్యర్థాలను గుర్తించి, పారవేయడం వంటివి ఉన్నాయి.

మంత్రిత్వ శాఖ, దాని రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ మరియు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , ఇంకా మూడు స్వయంప్రతివత్తి సంస్థలైన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ మరియు సర్దార్ స్వరణ్ సింగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో-ఎనర్జీ ఈ ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నాయి.

పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల శాఖ ప్రారంభించిన ఈ ప్రచారం, ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛతను సంస్థాగతం చేయడం మరియు పెండింగ్‌ను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అమలు దశ 2026 అక్టోబర్ 2న ప్రారంభమై, 2026 అక్టోబర్ 31 వరకు కొనసాగుతుంది.

2026 అక్టోబర్ 31 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి, మరియు ప్రచార కాలం తర్వాత కూడా పరిశుభ్రత, జవాబుదారీతనం మరియు సమర్థవంతమైన కార్యస్థల నిర్వహణ సంస్కృతిని కొనసాగించడానికి ఓబెఖీఇ కట్టుబడి ఉంది.

ప్రధానమంత్రి గారి విజ్ఞప్తి ఖాదీకి ఒక కొత్త గుర్తింపును ఇచ్చింది మరియు స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల నమ్మకాన్ని బలపరిచింది



న్యూఢిల్లీ, అక్టోబర్ 26:భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) ఛైర్మన్ శ్రీ మనోజ్ గోయల్, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన 'మన్ కీ బాత్' కార్యక్రమం యొక్క 139వ ఎపిసోడ్‌లో, ప్రధానమంత్రి ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల ఉత్పత్తుల పెరుగుతున్న అమ్మకాలను ప్రస్తావిస్తూ, రాబోయే పండుగ సీజన్‌లో స్థానిక చేతివృత్తుల వారు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని పౌరులను కోరారు. ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల రంగంతో అనుబంధం ఉన్న దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది కళాకారులు, నేత కార్మికులు, చేతివృత్తుల వారు మరియు గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ప్రధానమంత్రి గారి ఈ హామీ గౌరవం, ప్రేరణ మరియు నూతన శక్తిని అందిస్తుందని శ్రీ గోయల్ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి గారు ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలకు నిరంతరం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల, ఈ రంగం తన సాంప్రదాయ గుర్తింపును అధిగమించి, ఉపాధి కల్పన, మహిళా సాధికారత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం మరియు ఆత్మనిర్భర భారతదేశ నిర్మాణానికి ఒక ముఖ్యమైన వనరుగా మారిందని శ్రీ గోయల్ అన్నారు. ప్రధానమంత్రి గారి స్ఫూర్తితో, నేడు ఖాదీ దేశ సాంస్కృతిక వారసత్వంగా, అలాగే ఆధునిక భారతదేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఇది స్వదేశీ స్ఫూర్తికి మరియు ఆర్థిక సాధికారతకు చిహ్నంగా ఆవిర్భవించింది.

ప్రధానమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, కేవీఐసీ ఛైర్మన్ శ్రీ మనోజ్ గోయల్ ఇలా అన్నారు, '''మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రసారమైన నేటి కార్యక్రమంలో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల గురించి ప్రస్తావించడం మాకు ఎంతో గర్వకారణం. సరిగ్గా ఇదే వేదిక నుంచి, 2014 అక్టోబర్ 3న, ప్రధానమంత్రి గారు ఖాదీని కొనుగోలు చేయాలని పిలుపునిచ్చి, దానికి ఒక కొత్త గుర్తింపును ఇచ్చారు. అప్పటి నుంచి, ఆయన ఖాదీ మరియు స్వదేశీ ఉత్పత్తుల కొనుగోలును నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారు. గాంధీ జయంతి రోజున ఒక్కరోజే రూ. 28 కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయని తెలియజేయడం ద్వారా, ఆయన లక్షలాది మంది ఖాదీ కళాకారుల, ముఖ్యంగా మహిళల మనోధైర్యాన్ని గణనీయంగా పెంచారు. కేవీఐసీ మరియు దేశవ్యాప్తంగా ఉన్న ఖాదీ కళాకారులందరూ గౌరవనీయ ప్రధానమంత్రి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నాణ్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించడం ద్వారా మరియు యువతరాన్ని భాగస్వాములను చేయడం ద్వారా ఆయన 'వోకల్ ఫర్ లోకల్' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం సమృద్ధి భారత్) దార్శనికతను మరింత బలోపేతం చేస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము." విజయదశమి సందర్భంగా 2014 అక్టోబర్ 3న ప్రారంభమైన 'మన్ కీ బాత్' కార్యక్రమం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఎపిసోడ్ ప్రసారం కావడం విశేషం.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా అనేక సందర్భాల్లో ఖాదీ సాధించిన విజయాల గురించి చర్చించారని, ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని దేశ పౌరులకు విజ్ఞప్తి చేశారని శ్రీ గోయల్ గుర్తుచేసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా, 2014 అక్టోబర్ 3న ప్రసారమైన మొదటి ఎపిసోడ్‌లో కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనాలన్న విజ్ఞప్తిని అనుసరించి, మరుసటి రోజే, అంటే 2014 అక్టోబర్ 4న, ఐఎఎఅ ఫ్లాగ్‌షిప్ అవుట్‌లెట్‌లో రికార్డు స్థాయిలో అమ్మకాలు నమోదయ్యాయి. తదనంతరం, 2021 సెప్టెంబర్ 26 (81వ ఎపిసోడ్‌లో), 2022 సెప్టెంబర్ 25, మరియు 2023 సెప్టెంబర్ 24 తేదీలలో చేసిన ఇలాంటి విజ్ఞప్తుల ఫలితంగా, కన్నాట్ ప్లేస్‌లోని ఖాదీ భవన్‌లో రూ. 1.50 కోట్ల గణనీయమైన రికార్డు అమ్మకాలు జరిగాయి. 2022 అక్టోబర్ 2న రూ. 1.34 కోట్లు, ఆ తర్వాత 2023 అక్టోబర్ 2న రూ. 1.52 కోట్లకు పైగా ఖాదీ అమ్మకాలు జరిగాయి. 2025 సెప్టెంబర్ 28న ప్రసారమైన 126వ ఎపిసోడ్‌లో, అక్టోబర్ 2న కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనుగోలు చేసి, దాని స్వదేశీ మూలాన్ని చూసి గర్వపడాలని ప్రధానమంత్రి పౌరులను కోరారు. తదనంతరం, 2026 అక్టోబర్ 25న ప్రసారమైన 139వ ఎపిసోడ్‌లో, గాంధీ జయంతి రోజున ఒక్కరోజే ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు రూ. 28 కోట్లను దాటాయని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు మరియు పండుగ సీజన్‌లో స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దూరదృష్టితో కూడిన ఆలోచనలు మరియు విధానాల ఫలితంగా, ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల రంగం అపూర్వమైన వృద్ధిని సాధించిందని కేవీఐసీ ఛైర్మన్ శ్రీ మనోజ్ గోయల్ అభిప్రాయపడ్డారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, ఈ రంగం టర్నోవర్ రూ. 1.87 లక్షల కోట్లను అధిగమించగా, 2.04 కోట్లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పించింది. సమీప భవిష్యత్తులో ఈ రంగం రూ. 2.51 లక్షల కోట్ల టర్నోవర్ లక్ష్యాన్ని కూడా చేరుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

గోదావరి పుష్కర భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం



ఆదిలాబాద్, అక్టోబర్ 26: వచ్చే ఏడాది మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి విస్తృతంగా పర్యటించి, పుష్కరాల కోసం చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నూర్ పట్టణంలో రూ.5.50 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులకు భూమిపూజ చేశారు.

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మహంకాళివాడ నుంచి జాతీయ రహదారి వరకు రూ.3.50 కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పుష్కర ఘాట్లకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా గోదావరి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పుష్కరాల కోసం శాశ్వత మౌలిక వసతుల కల్పన, ఘాట్ల విస్తరణకు ప్రభుత్వం సుమారు రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"మన నగరాల భవిష్యత్ సవాళ్లపై చర్చించడమే ఈ సదస్సు ఉద్దేశ్యం"

శ్రీ మనోహర్ లాల్, గౌరవనీయ కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి.



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:విక్షిత్ భారత్ 2047 దిశగా పట్టణ పరిపాలన, ప్రణాళిక మరియు సేవల పంపిణీని బలోపేతం చేయడానికి ఆచరణాత్మక సిఫార్సులతో జాతీయ పట్టణ సదస్సు 2026 ఈరోజు భువనేశ్వర్‌లో ముగిసింది.

ముగింపు ప్రసంగంలో, గౌరవనీయ కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్, భారతదేశ చారిత్రక పట్టణాభివృద్ధి ప్రస్థానం మరియు పట్టణ మౌలిక సదుపాయాలు, సేవలను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. "మన నగరాల భవిష్యత్ సవాళ్లపై చర్చించడమే ఈ సదస్సు ఉద్దేశ్యం" అని పేర్కొంటూ, నీరు మరియు పారిశుధ్య సేవలను విస్తరించడం, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, పట్టణ రవాణాను బలోపేతం చేయడం మరియు ఆర్థిక సమ్మిళితాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలలో అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్?అర్బన్ మరియు పిఎం స్వానిధి వంటి జాతీయ మిషన్ల ద్వారా సాధించిన పురోగతిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

ాఉపాధి కేంద్రాలు మరియు ప్రజా రవాణాకు నమీవంలో నరనవైన గృహవసతి, నిర్మాణ పద్ధతులలో వలయాకార ఆర్థిక వ్యవస్థ, మరియు పాత వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. దేశంలోని సగానికి పైగా పాత వ్యర్థాలను ఇప్పటికే తొలగించినట్లు పేర్కొంటూ, ఈ ప్రయత్నాలను కొనసాగిం చాలని, కొత్త వ్యర్థాలు పేరుకుపోకుండా నిరోధించాలని, తద్వారా భారతదేశ పట్టణ పరివర్తన నమ్మిళితంగా, నుస్థిరంగా మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చూడాలని ఆయన ఉద్ఘాటించారు.జాతీయ పట్టణ సదస్సు 2026 ముగింపు సమావేశంలో స్వాగతోపన్యాసం చేస్తూ, గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ సతేంద్ర సింగ్, ఏడు సాంకేతిక సమావేశాల కీలక ఫలితాలను సమీక్షించారు మరియు విధానపరమైన చర్చలను ఆచరణాత్మక, అమలు చేయదగిన పట్టణ పరిష్కారాలుగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సేవల పంపిణీని మెరుగుపరచడానికి సంస్థాగత సామర్థ్యం, ఏజెన్సీల మధ్య సమన్వయం, పురపాలక ఆర్థిక వ్యవస్థ మరియు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాముఖ్యతకు సూచనగా, "విజయాన్ని కేవలం ప్రాజెక్ట్ పూర్తి చేయడం ద్వారా కాకుండా, సేవల నాణ్యత ద్వారా కొలవాలి" అని ఆయన పేర్కొన్నారు. సహకార సమాఖ్యవాద స్ఫూర్తిని హైలైట్ చేస్తూ, సదస్సు సిఫార్సులను ముందుకు తీసుకెళ్లడానికి మరియు విక్షిత్ భారత్ 2047 దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్రాలు, నగరాలు మరియు భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేయడానికి మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రత్యేక ప్రసంగం చేస్తూ, నీతి ఆయోగ్ సభ్యులు శ్రీ రాజీవ్ గౌబా, భారతదేశం యొక్క వేగవంతమైన పట్టణ పరివర్తనను నిర్వహించడానికి పట్టణ పరిపాలన, ప్రణాళిక మరియు పురపాలక ఆర్థిక వ్యవస్థలో సమగ్ర సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "మనం మన రాష్ట్ర రాజధానుల నుండి నగరాలను నడపలేము. మన చిన్న నగరాలకు సాధికారత కల్పించాలి" అని పేర్కొంటూ, పట్టణ స్థానిక సంస్థలకు అధికారాలు, నిధుల వికేంద్రీకరణను పెంచాలని, నగర నాయకత్వానికి సాధికారత కల్పించాలని, పురపాలక జవాబుదారీతనాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గృహాల కొనుగోలు శక్తిని, ఆర్థిక ఉత్పాదకతను మెరుగుపరచడానికి సొంత ఆదాయ వనరులను బలోపేతం చేయడం, సాంప్రదాయ భూ వినియోగ ప్రణాళికను సంస్కరించడం, అధిక జనసాంద్రత, మిశ్రమ వినియోగ అభివృద్ధి, రవాణా ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్, సిటీ ఎకనామిక్ రీజియన్స్ వంటి కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, రాష్ట్రాలు నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టాలని ఆయన కోరారు. అలాగే, జాతీయ పట్టణ మిషన్ల కింద నిధులను వాటి అమలుతో అనునంధానించాలని పిలుపునిచ్చారు.

తద్వారా నగరాలు విక్షిత్ భారత్ 2047 దిశగా వృద్ధి చోదకాలుగా తమ సామర్థ్యాన్ని గ్రహించేలా చేయవచ్చని సూచించారు.

ప్రపంచానికి ధర్మమార్గం చూపిన మహనీయుడు వాల్మీకి

జగిత్యాల అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ

కరీంనగర్, అక్టోబర్ 26: ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ అన్నారు. ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇతిహాసమైన రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి అని పేర్కొన్నారు. అన్నదమ్ముల అనుబంధం, ఇచ్చిన మాటకు కట్టుబడడం, గురుభక్తి వంటి ఆచరణీయ విలువలను రామాయణం ద్వారా తెలియజేశారని అన్నారు.

రామాయణం కేవలం కథ కాదని, ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను నేర్పే అద్భుత పాఠమని అదనపు కలెక్టర్ ప్రసూనాంబ పేర్కొన్నారు. చెడుపై మంచి విజయం సాధిస్తుందనే సందేశాన్ని రామాయణం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, బీసీ సంక్షేమ అధికారి జయరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై గట్టి దెబ్బ కొడుతూ, మణిపూర్‌లలోని 38 ప్రాంతాలలో 38 బృందాలతో ఏకకాలంలో దాడులు జరిపే 'ఆపరేషన్ ట్రైడెంట్' ప్రారంభం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26:మోదీ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై గట్టి దెబ్బ కొడుతూ, అస్సాం, మిజోరం, మరియు మణిపూర్‌లలోని 38 ప్రదేశాలలో 38 బృందాలతో ఏకకాలంలో దాడులు చేస్తూ 'ఆపరేషన్ ట్రైడెంట్'ను ఎన్‌సిబి ప్రారంభించింది. మాదకద్రవ్యాలపై జీరో టాలరెన్స్ అనే మోదీ ప్రభుత్వ విధానానికి మరియు స్వాధీనం-కేంద్రీకృత విధానం నుండి నెట్‌వర్క్-కేంద్రీకృత విధానానికి వ్యూహాత్మక మార్పుకు అనుగుణంగా ఈ ఉక్కు చర్య ఉంది. అస్సాం, మిజోరం మరియు మణిపూర్‌లలోని అంతర్జాతీయ నార్కో-పెనాన్షియల్ సిండికేట్‌లపై ఈ భారీ మూడు-రాష్ట్రాల బహుళ ఏజెన్సీల మెరుపుదాడి ప్రారంభించబడింది. మాదకద్రవ్యాల నియంత్రణపై విజన్ డాక్యుమెంట్ (2026-2029)కు అనుగుణంగా, అంతర్జాతీయ సిండికేట్‌లను కూకటివేళ్లతో పెకిలించి వేయడానికి, ఈ ఆపరేషన్ స్వాధీనం-కేంద్రీకృత విధానం నుండి నెట్‌వర్క్-కేంద్రీకృత మరియు ఆర్థిక అంతరాయ విధానానికి మారడాన్ని ఉదాహరణగా చూపిస్తుంది.

ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో, కేంద్ర హోం మంత్రి మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఇలా అన్నారు, "మాదకద్రవ్యాలపై మోదీ ప్రభుత్వపు ఘోరమైన దాడులు కొనసాగుతున్నాయి... మా ఏజెన్సీలు అక్టోబర్ 23న అస్సాం, మిజోరం మరియు మణిపూర్‌లోని 38 ప్రాంతాలలో ఏకకాలంలో దాడులు ప్రారంభించి, ఒక అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాను ఛేదించాయి. ఈ ఆపరేషన్ లో 100 కోట్ల విలువైన హవాలా లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి, 1,424 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు, ?17.82 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు, 500 డిటోనేటర్లు మరియు ?12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు, మరియు 18 మందిని అరెస్టు చేశారు.

ఈ నెట్‌వర్క్ 'డెత్ ట్రయాంగిల్ కారిడార్' ద్వారా భారతదేశం, మయన్మార్ మరియు బంగ్లాదేశ్ సరిహద్దుల గుండా మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసింది. 31 డిసెంబర్ 2029 నాటికి ప్రతి మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను నిర్మూలించాలనే లక్ష్యాన్ని సాధించడానికి భారతదేశానికి ఉన్న హిమాలయ పర్వతమంత సంకల్పానికి ఈ దాడులు నిదర్శనం. మాదకద్రవ్యాల ముఠాల శవపేటికలో చివరి మేకు కొట్టే వరకు భారతదేశం పోరాడుతూనే ఉంటుంది. హృదయపూర్వక అభినందనలు. కేంద్ర ఏజెన్సీలు, మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో కూడిన మాదకద్రవ్యాల నిరోధక బృందం."

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో 2026 అక్టోబర్ 23వ తేదీ తెల్లవారుజామున "ఆపరేషన్ ట్రైడెంట్"కు నేతృత్వం వహించింది. బహుళ ఏజెన్సీల సమన్వయానికి ఒక అసాధారణ నిదర్శనంగా, ఒక ప్రధాన అంతరాష్ట్రీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠా యొక్క కార్యాచరణ మరియు ఆర్థిక వెన్నెముకను కూల్చివేయడానికి, మిజోరం పోలీసులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ)తో సజావుగా సమన్వయం చేసుకుంటూ ఒక భారీ, ఏకకాల ఉక్కు చర్యను ప్రారంభించింది. నిశితమైన బహుళ ఏజెన్సీల ప్రణాళిక ద నమకాలీన అమలు: మిజోరంలోని డ్రగ్ కింగ్‌పిన్‌లు మరియు వారి సహచరులను లక్ష్యంగా చేసుకోవడానికి, నిఘా సమాచారాన్ని పంచుకోవడంలో మరియు కార్యాచరణ ప్రణాళికలో సంస్థాగత సమన్వయానికి ఆపరేషన్ ట్రైడెంట్ ఒక మైలురాయిగా నిలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య రోజుల తరబడి రహస్య నిఘా సమాచార సమీకరణ, ఉమ్మడి లక్ష్య నిర్ధారణ, మరియు ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశాల అనంతరం, ఈ ఆపరేషన్‌ను సిండికేట్‌ల యొక్క లాజిస్టిక్స్ కేంద్రాలు మరియు అక్రమ ఆర్థిక మార్గాలపై ఏకకాలంలో దాడి చేసేలా నిశితంగా రూపొందించారు.

ఏకీకృత కమాండ్ వ్యవస్థ కింద అత్యంత కచ్చితత్వంతో పనిచేస్తూ, అస్సాం, మిజోరం, మణిపూర్ అనే మూడు ఈశాన్య రాష్ట్రాలలో ముందుగా గుర్తించిన 38 ప్రదేశాలలో 38 బహుళ-సంస్థల మిశ్రమ బృందాలను ఏకకాలంలో సమీకరించారు.

ఈ సమన్వయ దాడులు కీలకమైన పట్టణ కేంద్రాలు మరియు సున్నితమైన సరిహద్దు కారిడార్లను విస్తృతంగా కవర్ చేశాయి ?వీటిలో మిజోరంలోని ఐజ్వాల్, చంఫాయ్, మరియు వ్యూహాత్మక ఇండో-మయన్మార్ సరిహద్దు వాణిజ్య పట్టణమైన జోఖావ్‌థార్‌తో పాటు, మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ మరియు కచార్/అస్సాం రవాణా కారిడార్‌లోని అనుసంధానిత ఆపరేటివ్ స్థావరాలు కూడా ఉన్నాయి.

క్లిష్టమైన భూభాగం మరియు విస్తారమైన భౌగోళిక పరిధి ఉన్నప్పటికీ, అసాధారణమైన అంతర్-విభాగాల సమన్వయం వల్ల అన్ని సోదాలు, విచారణలు మరియు ఆర్థిక ఆడిట్‌లు ఏకకాలంలో జరిగాయి, తద్వారా అనుమానితులు పారిపోవడం లేదా అక్రమ ఆస్తులను దాచిపెట్టడం వంటివి నివారించబడ్డాయి. సంక్షిప్త నేపథ్యం: అంతర్జాతీయ కార్టెల్‌ను ఛేదించడం

ఈ బహుళ-రాష్ట్రాల ఆపరేషన్, సమగ్రమైన 360-డిగ్రీల దర్యాప్తు కోసం గుర్తించిన నెట్‌వర్క్ కేసులలో ఔఅ, మిజోరం పోలీసులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) ప్రారంభించిన నిరంతర, నిఘా ఆధారిత వెనుకబడిన మరియు ముందుకు సాగే అనుసంధాన దర్యాప్తుల నుండి ఉద్భవించింది. ఈ నిరంతర దర్యాప్తులలో, మయన్మార్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారి థాంగ్‌సింటువాంగ్ ఏ చింటఁవాంగ్ ఏ త్లువాంగా (నేతృత్వంలోని ఒక విస్తృతమైన అంతర్జాతీయ సిండికేట్ బయటఒడింది. ఇతను మయన్మార్-మిజోరం-మణిపూర్-అస్సాం-త్రిపుర కారిడార్ గుండా ప్రధాన భూభాగమైన భారతదేశం మరియు బంగ్లాదేశ్‌లోకి మెథాంఫేటమిన్ మరియు హెరాయిన్‌ల సరిహద్దు రవాణాను నడిపించాడు. దర్యాప్తు యొక్క మునుపటి దశలలో ఈ కార్టెల్‌లోని కీలక స్తంభాలను విజయవంతంగా నిర్వీర్యం చేశారు, వారిలో వీరు ఉన్నారు:

రైతులకు 18 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలి

భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఆదేశాల మేరకు జుక్కల్ మండల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. కొద్దిసేపు ధర్నా నిర్వహించిన అనంతరం తహసీల్దార్ పి. మారుతికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్ కోతలు లేకుండా రోజుకు 18 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ అంతర్జాతీయ వార్తలు

వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాలని, భూమిలేని రైతులకు రూ.12 వేల ఆర్థిక సాయం చేయాలని కోరారు. రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేస్తూ, రైతులకు రూ.15 వేలు అందించాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అడవి జంతువుల నుంచి పంట పొలాలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు హన్మారెడ్డి, కొమ్మురాజు, శివాజీ పటేల్, బన్సరాజ్ పటేల్, శ్రీనివాస్, గంగాధర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



కరీంనగర్, అక్టోబర్ 26: ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకోవాలని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు, వినతులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దరఖాస్తును ప్రాధాన్యంతో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, డీఆర్ఓ కె. వై. ప్రసాద్, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సివల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా సందీ బెన్సన్ రాజు

పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్, అక్టోబర్ 26: సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా సందీ బెన్సన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆయన అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సందీ బెన్సన్ రాజుకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సేవాదళ్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా సందీ బెన్సన్ రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి యూసఫ్ జహీ, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ అన్న, డీసీసీ అధ్యక్షుడు నాగేశ్ రెడ్డి, గడుగు గంగాధర్, మనాల మోహన్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, సేవాదళ్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో సేవాదళ్ కార్యకర్తలను చురుకుగా భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు.

తప్పుదోవ పట్టించే ప్రకటనలు మరియు నిబంధనలకు విరుద్ధమైన వాకీ-టాకీల అమ్మకాలపై సీసీపీఏ చర్యలను ముమ్మరం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:ఆపరేటింగ్ ఫ్రీక్వెన్సీలు మరియు వర్తించే లైసెన్సింగ్ అవసరాలతో సహా ముఖ్యమైన నియంత్రణ సమాచారాన్ని వెల్లడించడంలో విఫలమైన వాకీ-టాకీల తప్పుదోవ పట్టించే ప్రకటనలు మరియు ఉత్పత్తి జాబితాల కోసం మెస్సర్స్ హోగర్ టెక్నాలజీస్ అండ్ ఇన్నోవేషన్స్ ఒఒఖ పై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ -1 లక్ష జరిమానా విధించింది. చీఫ్ కమిషనర్ శ్రీమతి నిధి ఖరే మరియు కమిషనర్ శ్రీ అనుపమ్ మిశ్రా నేతృత్వంలోని అఅఖం, వినియోగదారుల రక్షణ చట్టం, 2019 కింద ఈ ఉత్తర్వును జారీ చేసింది

ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు వెబ్‌సైట్‌లలో వాకీ-టాకీల (పర్సనల్ మొబైల్ రేడియోలు) జాబితా, ప్రకటన మరియు అమ్మకానికి నంబంధించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలు మరియు అన్యాయమైన వాణిజ్య పద్ధతులపై అఅఖం కొనసాగిస్తున్న అమలు చర్యలలో ఈ చర్య ఒక భాగం.

నియంత్రణ అవసరాల వెల్లడి సరిపోదని అఅఖం గుర్తించింది

తన తాజా ఉత్తర్వులో, అఅఖం, హోగర్ టెక్నాలజీస్ అండ్ ఇన్నోవేషన్స్ ఒఒఖ వారి వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడిన వివిధ వాకీ-టాకీ మోడళ్ల ప్రకటనలు మరియు ఉత్పత్తి జాబితాలను పరిశీలించింది. ఆ జాబితాలలో పరికరాల ఆపరేటింగ్ ఫ్రీక్వెన్సీలు, వర్తించే లైసెన్సింగ్ అవసరాలు మరియు నియంత్రణ ఆమోదాలను స్పష్టంగా వెల్లడించలేదని అథారిటీ గమనించింది. ఇటువంటి లోపాలు, అవసరమైన నియంత్రణ అనుమతులు పొందకుండానే పరికరాలను చట్టబద్ధంగా ఆపరేట్ చేయవచ్చని వినియోగదారులను తప్పుగా భావించేలా చేయవచ్చు.

తక్కువ శక్తి మరియు చాలా తక్కువ శక్తి గల స్వల్ప శ్రేణి రేడియో ఫ్రీక్వెన్సీ పరికరాల వినియోగం (లైసెన్సింగ్ అవసరం నుండి మినహాయింపు) నియమాలు, 2018 ప్రకారం, 446.0-446.2 ఓఱళి నిర్దేశిత ఫ్రీక్వెన్సీ పరిధిలో పనిచేసే పర్సనల్ మొబైల్ రేడియోలకు, వర్తించే షరతులకు లోబడి, లైసెన్స్ పొందే అవసరం నుండి మినహాయింపు ఉంది. మినహాయింపు పొందిన ఫ్రీక్వెన్సీ పరిధికి వెలుపల పనిచేసే ఇతర వైర్‌లెస్ రేడియో ఫ్రీక్వెన్సీ పరికరాలు సంబంధిత నియంత్రణ అవసరాలకు లోబడి ఉంటాయి.విచారణ సమయంలో, తమ వద్ద చెల్లుబాటు అయ్యే డీలర్ పొసెసింగ్ లైసెన్స్ ఉందని మరియు ఆ పరికరాలు వర్తించే ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ ధృవీకరణల పరిధిలోకి వస్తాయని కంపెనీ సమర్పించింది. తమ వెబ్‌సైట్ ప్రధానంగా సమాచార మరియు లీడ్-జనరేషన్ ప్రయోజనాల కోసం ఉద్దేశించబడిందని, అది ప్రత్యక్ష ఆన్‌లైన్ అమ్మకాలను సులభతరం చేయదని కూడా వాదించింది.

కంపెనీ సమర్పణలు, దర్యాప్తు ఫలితాలు మరియు రికార్డులో అందుబాటులో ఉన్న సామాగ్రిని పరిశీలించిన తర్వాత, నియంత్రణ ఆవశ్యకతలు కలిగి ఉండటం అనేది, కొనుగోలుకు ముందు దశలో వినియోగదారులకు కచ్చితమైన, పూర్తి మరియు ముఖ్యమైన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత నుండి ప్రకటనదారుడిని విముక్తి చేయదని అఅఖం గమనించింది.

వెబ్‌సైట్ ఆధారిత ఉత్పత్తి ప్రమోషన్‌లు కూడా వినియోగదారుల రక్షణ అవసరాలకు లోబడి ఉంటాయి

ఆన్‌లైన్ చెల్లింపు గేట్‌వే లేదా షాపింగ్ కార్ట్ సౌకర్యం లేకపోవడం అనేది, వెబ్‌సైట్ ద్వారా చేసే ప్రచార ప్రకటనలను వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం తప్పుదోవ పట్టించే ప్రకటనల పరిధి నుండి మినహాయించదని అఅఖం ఇంకా గమనించింది. ఉత్పత్తులు చివరికి ఏ పద్ధతిలో విక్రయించబడినప్పటికీ, ప్రకటనలు మరియు ఉత్పత్తి జాబితాలు వర్తించే నియంత్రణ అవసరాలకు సంబంధించి తగిన సమాచారాన్ని అందించాలి.ఆపరేటింగ్ ఫ్రీక్వెన్సీలు మరియు లైసెన్సింగ్ అవసరాలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రకటన చేయబడిన పరికరాలను చట్టబద్ధంగా ఏ పరిస్థితులలో ఉపయోగించవచ్చనే విషయంలో వినియోగదారులు తప్పుదోవ పట్టే అవకాశం ఉందని అథారిటీ పేర్కొంది.

ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు

శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి పేరుతో స్థాపించిన



డా॥ పట్టాభి కళా పీఠము

(ప్రతిభకు పట్టాభిషేకం)

(ర. 234/2010)

ప్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ, గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

డా॥ పట్టాభి జయంతి –
పట్టాభి అవార్డ్స్-2025 ప్రదానోత్సవ సభ
(సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకం)

తేది : 14-11-2026 (2వ శనివారం)

వేదిక : పెన్షనర్ల భవనం
తాలూకా కాంపౌండ్, బ్రాడీపేట, గుంటూరు.

సమయం : ఉదయం 10 గం॥లకు

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు :

డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్

అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :

గౌ॥ శ్రీమతి పాడాటి తేజస్విని గారు

అధ్యక్షురాలు, ఆం.ప్ర. సృజనాత్మక, సాంస్కృతిక సమితి, అమరావతి

విశిష్ట అతిథి :

ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు

ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

అణచివేతకు వ్యతిరేకంగా అగ్నిజ్వాలగా మారిన కొమురం భీం

అక్టోబర్ 27... కొమురం భీం వర్ధంతి



తెలంగాణ భూమి విప్లవ చరిత్రలో అమరమైన పుటగా నిలిచిపోయిన పేరు కొమురం భీం. నిజాం పాలనలో గిరిజనులపై జరిగిన దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన సాయుధ పోరాటం తెలంగాణ విముక్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. గిరిజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, స్వతంత్ర జీవనం కోసం ప్రాణాలు అర్పించిన ఈ మహనీయుడు కేవలం ఒక వ్యక్తి కాదు?ఆయన ఒక ఆలోచన, ఒక విప్లవం, ఒక చరిత్ర. తెలంగాణ అరణ్యాల నుండి ఉద్భవించిన ఈ అగ్ని జ్వాలా వీరుడు దోపిడీ పాలకుల దమనానికి ఎదురు నిలిచి, గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపిన మహా యోధుడు. 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా)లోని సంకేపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన కొమురం చిన్ను, సోంబాయి దంపతులకు జన్మించాడు భీం. చిన్ననాటి నుంచే ఆయన ప్రకృతితో మమేకమై, అడవుల్లో వేటాడుతూ, వాగులలో ఈదుతూ, చెట్ల నీడలో జీవిస్తూ పెరిగాడు. పాఠశాల విద్యకు దూరమైనా, జీవిత పాఠాలను ప్రకృతి నుంచి నేర్చుకున్నాడు. ఆయనకు అక్షర జ్ఞానం లేకపోయినా, అన్యాయం గుర్తించగల వివేకం, సమానత్వం కోసం తపన, స్వేచ్ఛా స్ఫూర్తి సహజసిద్ధంగా లభించాయి.

ఆ కాలంలో తెలంగాణ నిజాం పాలన కింద గిరిజనుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. అడవులే వారి జీవనాధారం, భూములే వారి ఆశ్రయం అయినా, ఆ భూములపై హక్కు వారికే లేకుండా పోయింది. పటేలు, దేస్‌ముఖ్‌లు, దొరలు పేరుతో ఉన్న భూస్వాములు గిరిజనులపై అత్యాచార పాలన సాగించారు. అడవిలో వేటాడినా పన్ను, చెట్లు నరికి వాడినా జరిమానా, పొలం పండించినా కాజేయడం వంటి దమనకాండ కొనసాగింది. నిజాం ప్రభుత్వ అధికారులు, అటవీశాఖ సిబ్బంది గిరిజనులను అణచి వేయడం సాధారణమై పోయింది. భీం తండ్రి చుక్కు ఒకసారి అటవీ అధికారుల అన్యాయానికి ప్రతిఘటించడంతో దారుణంగా హతమయ్యాడు. ఆ సంఘటన బాల భీం మనసులో అణచివేతకు వ్యతిరేకంగా అగ్నికణాన్ని నింపింది.

తండ్రి మరణం తర్వాత కుటుంబం సర్దాపూర్ ప్రాంతానికి వలస వెళ్ళింది. అక్కడ భీం శ్రమజీవిగా పని చేస్తూ సామాజిక అన్యాయాల్ని దగ్గరగా చూశాడు. ఇతర గిరిజన తెగలతో పరిచయం పెంచుకుని వారి బాధలు తెలుసుకున్నాడు. కొద్ది కాలం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దులలోని చండా ప్రాంతంలో కూలీగా పనిచేసినప్పుడు, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవ వీరుల త్యాగాల కథలు విని ఆయన మనసు మిన్నంటింది. 'మన జాతి స్వతంత్రంగా జీవించాలంటే పోరాటమే మార్గం' అని నిశ్చయించాడు. ఆ నిశ్చయమే తరువాత గిరిజన చరిత్రలో నూతన దశకు నాంది పలికింది.

భీం తన జాతి ప్రజల్ని చైతన్య పరచడం ప్రారంభించాడు. అడవుల్లో గిరిజన గ్రామాలను తిరుగుతూ "మన భూమి మనదే, మన అడవి మనదే, మన నీరు మనదే" అని నినదించాడు. ఈ నినాదం తరువాత "జల, జంగల్, జమీన్" అనే మహోన్నత సూత్రంగా పరిణమించింది. ఇది కేవలం మూడు పదాల నినాదం కాదు ? గిరిజనుల జీవన సారాంశం. నీరు, అడవి, భూమి ? ఈ మూడు లేకుంటే వారి జీవితం అసంభవం. ఈ వనరులపైనే వారికి హక్కు ఉండాలని ఆయన బలంగా ప్రతిపాదించాడు. ఈ భావజాలం నేటికీ భారత గిరిజన ఉద్యమాలకు మూల స్తంభంగా నిలిచింది.

భీం అణచివేతకు ప్రతిస్పందనగా గెరిల్లా విధానంలో పోరాటాన్ని రూపుదిద్దాడు. చిన్న చిన్న దళాలను ఏర్పరచి అడవుల్లో శిక్షణ ఇచ్చి ఆయుధ దళాలుగా తయారు చేశాడు. ఈ దళాలు నిజాం సైన్యంపై ఆకస్మిక దాడులు చేసి, పటేలు?దేస్‌ముఖ్‌లను భయభ్రాంతులకు గురి చేశాయి. భీం లక్ష్యం కేవలం ప్రతీకారం కాదు ? స్వయం పాలన. గిరిజనులు తమ గ్రామాలను తామే పాలించాలి, చట్టాలు తామే రూపొందించాలి, ఇతరుల అధికారం అంగీకరించరాదని ఆయన నినదించాడు. ఆయన 12 గ్రామాలను స్వయం పాలనకు చేర్చి స్థానిక ప్రజల చేత న్యాయ వ్యవస్థను నడిపించాడు. ఈ చర్య నిజాం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

1940లో నిజాం ప్రభుత్వం ఆయన ఉద్యమాన్ని అణచివేయాలని తాలూక్దార్ అబ్దుల్ సత్తార్ నాయకత్వంలో సైన్యాన్ని పంపింది. అక్టోబర్ 27న జోడెఘాట్ అరణ్యంలో భీం దళాలు మరియు నిజాం సైన్యం మధ్య భీకర యుద్ధం జరిగింది. గంటల కొద్దీ సాగిన ఆ ఘర్షణలో గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. చివరికి భీం స్థానం ద్రోహం వల్ల బహిర్గతమైంది. సైన్యం చుట్టుముట్టి కాల్పులు జరపగా భీం వీరమరణం పొందాడు. ఆయన వయస్సు కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు. కానీ ఆ రోజు ఆయన రక్తం జోడెఘాట్ నేలలో కలిసిన క్షణం నుండి తెలంగాణ గిరిజన చైతన్యం నిత్య జ్వాలగా వెలిగింది.

భీం మరణం తర్వాత గోండు తెగ ప్రజలు ఆయనను దేవుడిగా ఆరాధించడం ప్రారంభించారు. ఆయనను "భీమల్ పెన్"గా పూజిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం ఆయన పేరుతో "కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా" ఏర్పరచి, జోడెఘాట్‌లో స్మారక స్థూపం, మ్యూజియం నిర్మించింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం తెలంగాణ గౌరవ చిహ్నంగా నిలిచింది. పాఠ్యపుస్తకాల్లో ఆయన కథ చేర్చబడడం, గిరిజన చైతన్య స్ఫూర్తిగా బోధించబడడం ఆయన వారసత్వానికి నిదర్శనం.

కొమురం భీం తత్వం సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, పర్యావరణ పరిరక్షణ అనే మూడు ఆధారాలపై నిలిచింది. ఆయన పోరాటం కేవలం దోపిడీ పాలనకు వ్యతిరేకం మాత్రమే కాదు, అది ప్రకృతి హక్కుల పరిరక్షణ యుద్ధం కూడా. నేటి ఆధునిక చట్టాలు ? భూ హక్కుల చట్టం, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్, పర్యావరణ సంరక్షణ చట్టాలు ఈ ఆలోచనల నుంచే ఉద్భవించినవని చెప్పవచ్చు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఉద్యమానికీ, రైతాంగ పోరాటాలకీ పునాది అయ్యాయి.

సమాజంలోని ప్రతి అణగారిన వర్గానికీ భీం జీవితం ఒక పాఠం. స్వతంత్రం కోసం, గౌరవం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయకూడదని ఆయన చూపించారు. ఆయన త్యాగం మనకు గుర్తుచేస్తుంది ? హక్కుల కోసం పోరాటం అనేది నేరం కాదు; అది మనిషి జీవితానికి అర్థం ఇచ్చే ధర్మయుద్ధం. కొమురం భీం శరీరం నిజాం సైన్య బుల్లెట్లతో మట్టిలో కలిసినా, ఆయన ఆత్మ తెలంగాణ పర్వతాల్లో, గిరిజన గుండెల్లో, జల జంగల్ జమీన్ అనే ప్రతిధ్వనిలో చిరస్థాయిగా మారిపోయింది.

కొమురం భీం కథ కేవలం గతం కాదు ? అది నేటి పాఠం, రేపటి ప్రేరణ. అణచివేతను ఎదుర్కొని అజేయంగా నిలబడిన గిరిజన గర్వగాథ ఆయన పేరు. తెలంగాణ నేల ఆయన నినాదాన్ని నిత్యం ప్రతిధ్వనిస్తుంది ? ''జల, జంగల్, జమీన్ మనదే... జీవనం మనదే... స్వేచ్ఛ మనదే...''



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు సమాజానికి స్ఫూర్తిదాయకం.

-మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడవాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సంగారెడ్డి, అక్టోబర్ 26(నె?టి నిజం ప్రతినిధి) మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు, ఆయన రచించిన రామాయణం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. ఆయన జీవితం మనిషిలో మార్పు సాధ్యమేనని, పట్టుదల, జ్ఞానం, నిరంతర కృషితో ఉన్నతమైన లక్ష్యాలను సాధించవచ్చని చాటిచెబుతుందన్నారు. మహర్షి వాల్మీకి బోధనలను ఆచరిస్తూ సమాజంలో సద్భావన, సమానత్వం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీశ్, వివిధ శాఖల అధికారులు, వాల్మీకి జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ బోయ వెంకటేశం, వాల్మీకి బోయ సంఘం ప్రతినిధులు వెంకట రామయ్య, బుచ్చయ్య, సంఘమేష్, ప్రభు, బక్కప్ప, శివరాజ్, శ్రీనివాస్, అనిల్, రాములు, ఆగమయ్య, రాజు, పందరి, జ్ఞానేశ్వర్, దినేష్, టీ ఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు కొమురం భీంకు ఘనంగా నివాళి

ఆదివాసీ హక్కుల సాధనకు ఆయన ఆశయాలే స్ఫూర్తి



ఆదిలాబాద్, అక్టోబర్ 26: ఆదివాసీ హక్కుల కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడి అమరుడైన కొమురం భీం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష పిలుపునిచ్చారు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. ఆదిలాబాద్ అటవీ ప్రాంతంలో ఆదివాసీ ఉద్యమకారుడు సాగించిన పోరాట స్ఫూర్తి అన్ని వర్గాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.

టీయూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొమురం భీం చౌక్ (కలెక్టర్ చౌక్)లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం మాట్లాడుతూ.. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో గిరిజనుల హక్కుల సాధన కోసం కొమురం భీం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన త్యాగం, ధైర్యం, పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయ సాధనలో ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కొమురం భీంకు నిజమైన నివాళి అర్పించాలంటే ఆదివాసీల హక్కులు, అటవీ వనరులపై వారి హక్కులు, ఆత్మగౌరవం, సమాన అవకాశాల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం. జలంధర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంద్రత్ నారాయణ, సహాధ్యక్షుడు ప్రఫుల్‌చందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకిరణ్ రెడ్డి, జెట్టి నారాయణ, ఆదిలాబాద్ రూరల్ అధ్యక్షుడు పందరినాథ్, ఇంద్రవెల్లి మండల ప్రధాన కార్యదర్శి రాథోడ్ బలిరాం, తలమడుగు మండల ప్రధాన కార్యదర్శి అడ జగన్, గుడిహత్నూర్ మాజీ ప్రధాన కార్యదర్శి బోజారెడ్డి, బేల మండల అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్‌డ్ బాండ్ అందజేత

16 మందికి రూ.2,50,000 చొప్పున బాండ్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్‌డ్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 16 మంది కులాంతర వివాహం చేసుకోగా, ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్‌డ్ బాండ్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశా

పీఓ డైరీ నిర్వహణ అత్యంత కీలకం

ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.. కలెక్టర్ దినేష్ కుమార్

అమరావతి, అక్టోబర్ 26: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు) తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పోలవరం (రంపచోడవరం) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. సోమవారం అడ్డతీగల మండలంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులతో సమీక్షా సమావేశం, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధికారి హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఓటర్ల గుర్తింపు, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల సామగ్రి వినియోగం, పోలింగ్ ముగిసిన అనంతరం చేపట్టాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ముఖ్యమైన సంఘటనలు, పోలింగ్ సమయాలు, ఎదురైన సమస్యలు, వాటిపై తీసుకున్న చర్యలను ప్రిసైడింగ్ అధికారి డైరీలో ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా నమోదు చేయాలని సూచించారు. పీఓ డైరీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అధికారిక రికార్డు కావడంతో దాని నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహనతో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి డీఎన్వీ రమణ, తహసీల్దార్ తేజస్విని, ఎంపీడీవో కుమార్, పీఓలు, ఏపీఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఫిలింనగర్‌లో వాల్మీకి జయంతి వేడుకలు..

నివాళులర్పించిన టీడీపీ నేత నర్సింలు
వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు
కార్యక్రమంలో పాల్గొన్న బోయ సంఘం నాయకులు, టీడీపీ నేతలు



హైదరాబాద్, అక్టోబర్ 26: ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ మహనీయుల చౌరస్తాలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంఘం నాయకులు బోయ బన్నప్ప, బోయ సాయిలు, బోయ రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం. నర్సింలు పూలమాల వేసి నివాళులర్పించారు.

లవాల్మీకి జయంతిని పురస్కరించుకుని మహనీయుల చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సింలు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి గౌరవం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దండు లక్ష్మణ్, గుట్టలపల్లి నాగరాజ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం.. ఇద్దరు మృతి!

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న గూడ్స్ వెహికిల్..క్యాబిన్‌లోనే డ్రైవర్ మృతి..

సంగారెడ్డి, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): : సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రింగ్ రోడ్డు ఎగ్జిట్ నం.2 వద్ద డివైడర్‌పై ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

ఃప్రమాద తీవ్రతకు అశోక్ లేలాండ్ వాహనం డ్రైవర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.

చెట్లకు నీళ్లు పోస్తున్న మరో వ్యక్తి కూడా వాహనం కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఃసమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం పరీక్షల నిమిత్తం పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

అర్నాబ్ తుఫాన్‌పై యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

అమరావతి, అక్టోబర్ 26: అర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రంలో వేటకు వెళ్లిన బోట్లు సురక్షితంగా తీరానికి చేరేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆహారం, తాగునీరు, వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

తుఫాన్ ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించేలా సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. తుఫాన్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

అవినీతి వ్యతిరేక కవితల పోటీ

హైదరాబాద్, అక్టోబర్ 26:డిసెంబర్ 9 "అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా గుంటూరు, అమరావతి సాహితీ మిత్రులు సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ సంయుక్తంగా నిర్వహిస్తున్న "అవినీతి వ్యతిరేక కవితల పోటీ"కి కవితలు ఆహ్వానిస్తున్నాము. అవినీతిని వ్యతిరేకిస్తూ ఆరు పద్యాలు గాని, ఆరు మినీ కవితలు కానీ , ఒక వచన కవిత లేదా ఒక గేయం కానీ నవంబర్ 25లోగా 9493686165 వాట్సప్ నంబరుకు టైప్ చేసి మాత్రమే పంపించాలి.

డిసెంబర్ 9న ఉదయం 10 గంటలకు గుంటూరులో బ్రాడీపేటలోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో జరిగే "అవినీతి వ్యతిరేక కవి సమ్మేళనం" కార్యక్రమంలో ప్రథమ బహుమతిగా అయిదు వేలు, ద్వితీయ బహుమతిగా మూడు వేలు, తృతీయ బహుమతిగా రెండు వేలు అందించి సత్కరించటం జరుగుతుంది. రచన పూర్తిగా తామే రాశామని, ఈ పోటీకి ఉద్దేశించి తాజాగా రాసిన ప్రత్యేక రచన అని హామీ కూడా రాయాలి.

డాక్టర్ రావి రంగారావు, అధ్యక్షులు, అమరావతి సాహితీ మిత్రులు& డాక్టర్ టి. సేవ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.